RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:236 | మంగళవారం మార్చి 24 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00



## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136


# ఆందోళనకరంగా పశ్చిమాసియా పరిస్థితి

## యుద్ధంతో భారత్‌కు ఎన్నో సవాళ్లు లోక్‌సభలో ప్రధాని మోడీ వెల్లడి



పశ్చిమాసియాలో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. సోమవారం ఆయన లోక్‌సభలో మధ్యప్రాచ్యంలో యుద్ధం గురించి ప్రసంగించారు. మూడు వారాలుగా యుద్ధం కొనసాగుతోందన్న ప్రధాని మోదీ.. భారత్ ఇంధన అవసరాలను పశ్చిమాసియా తీరుస్తోందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ యుద్ధం భారత్‌కు ఎన్నో సవాళ్లు తీసుకొచ్చిందని మోదీ అన్నారు. ప్రజలపై యుద్ధం తీవ్ర ప్రభావం చూపిస్తోందని కూడా ప్రధాని మోదీ వెల్లడించారు. పశ్చిమాసియాలో కోటి మందికిపైగా భారతీయులు ఉన్నారని, గల్ఫ్‌లో ఉన్న భారతీయుల రక్షణకు చర్యలు చేపట్టామని ప్రధాని మోదీ లోక్ సభలో చెప్పారు. పేజి 2లో ▶



## హర్మ్యూజ్‌ని దాటి భారత్ దిశగా రెండు ఎల్పీజీ నౌకలు

- తాజాగా రెండు ఎల్పీజీ నౌకలు హర్మ్యూజ్‌ను దాటి అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించాయి. 2లో..

## దిల్లీ పేలుడు కేసు.. జమ్మూకశ్మీర్‌లో ఎన్ఐఏ సోదాలు



శ్రీనగర్: దిల్లీ పేలుడు కేసు దర్యాప్తులో భాగంగా జాతీయ దర్యాప్తు సంస్థ జమ్మూకశ్మీర్‌లో సోదాలు నిర్వహిస్తోంది. సోమవారం తెల్లవారుజామునుంచి తనిఖీలు చేపట్టింది. హంద్వారాలోని ఓ వ్యాపారి నివాసంలో ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ కేసులో అరెస్టైన వైద్యులకు.. ఆయుధాలు సరఫరా చేసిన వ్యక్తులతో అతడికి సంబంధం ఉన్నట్లు గుర్తించామన్నారు. ఇప్పటికే పలు కీలక పత్రాలతో పాటు, డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.

# యుద్ధ విస్తరణే ఇరాన్ ప్రధానాస్త్రం!

ప్రపంచ ఇంధన రవాణాకు కీలకమైన ఈ మార్గాన్ని మూసివేయడం ద్వారా ఇరాన్ గ్లోబల్ ఎకానమీని చిక్కుల్లో



- రస్ లఫాన్ విధ్వంసం: ఖతార్‌లోని ప్రపంచంలోనే అతిపెద్ద సహజవాయు ప్లాంట్‌పై దాడి జరగడం వల్ల ఏటా 2వేల కోట్ల డాలర్ల నష్టం వాటిల్లుతోంది. ఇది కోలుకోవడానికి ఐదేళ్లు పడుతుందని అంచనా.
- చమురు ధరల పెరుగుదల: బహ్రెయిన్ నుండి అబుధాబీ వరకు ఉన్న చమురు డిపోలపై ఇరాన్ డ్రోన్లతో దాడులు చేస్తోంది. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాకు విఘాతం కలిగింది.

ప్రత్యర్థిని కవ్విస్తూ యుద్ధం అంచుల వరకూ తీసుకెళ్లడం అమెరికా–సోవియట్ యూనియన్ ప్రచ్ఛన్న యుద్ధంలో కీలకం. శత్రువును నిత్యం భయం గుప్పిట్లో ఉంచడమే ఇక్కడ ప్రధాన వ్యూహం. తాజా గల్ఫ్ పోరులో ఇరాన్ ఇదే ఎత్తుగడను అనుసరిస్తున్నట్లు స్పష్టమవుతోంది. పేజి 2లో ▶



## బియ్యం రవాణాలో కుంభకోణం:

హైదరాబాద్: బియ్యం రవాణాపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అసత్యాలు చెప్పారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఫిలిప్పీన్స్‌కు బియ్యం పంపడంలో కుంభకోణం జరిగిందని ఆరోపించారు. సీబీఐ, ఈడీ కేసులున్న ప్రేమ్‌చంద్ గార్గ్‌ను సలహాదారుగా పెట్టుకున్నారని ఆక్షేపించారు. ఆయన ఇప్పుడు ఎక్కడ ఉన్నారో ప్రభుత్వం చెప్పాలని హరీశ్ ప్రశ్నించారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు. పేజి 2లో

## సన్న బియ్యానికి బోనస్.. కట్టుబడి ఉన్నాం



హైదరాబాద్: సన్న బియ్యానికి బోనస్ ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నామని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో బియ్యం కుంభకోణం జరిగిందని విమర్శించారు. గత ప్రభుత్వ పాలనలోని అన్ని అక్రమాలపై దర్యాప్తు చేయాల్సి ఉంటుందని చెప్పారు. శాసనసభలో మంత్రి మాట్లాడారు.
“మాది రైతుపక్షపాత ప్రభుత్వం. రైతుల నుంచి రికార్డు స్థాయిలో బియ్యం సేకరించాం. 72 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసి నగదు చెల్లించాం. ఇంకా మిగిలిన బియ్యం కూడా కొనుగోలు చేస్తాం. ఈ రబీలో కూడా ప్రతి గింజనూ కొంటాం. ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ. 86 లక్షల టన్నుల నిల్వ ఉంది.. పంపించేందుకు చర్యలు చేపడుతున్నాం. బియ్యాన్ని మంచి ధరకే విక్రయించాం. ఛత్తీస్‌గఢ్, ఏపీ బియ్యం కంటే మన సోనా మసూరి, బాస్మతి బియ్యానికి డిమాండ్ ఉంది. పేజి 2లో ▶

# పారిశ్రామికాభివృద్ధిలో మరో ముందడుగు

## స్టీల్ ప్లాంట్‌కి కాదు.. స్టీల్ సిటీకి పునాది వేశాం

- మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు చంద్రబాబు శంకుస్థాపన
- హాజరైన కేంద్రమంత్రులు కుమారస్వామి
- ఏటా 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యం



అనకాపల్లి: ఉత్తరాంధ్రలోని నక్కపల్లిలో కొత్తచరిత్ర లిఖిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకంటే.. అతిపెద్ద పరిశ్రమ రాజయ్యపేటలో ఏర్పాటు కాబోతోందన్నారు. ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. ఆర్సెలార్ మిత్తల్ పెట్టుబడిని గొప్ప మలుపుగా అభివర్ణించారు. “ భారత్‌లోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్ నక్కపల్లిలో ఏర్పాటు కాబోతోంది. ప్రపంచంలోనే నెంబర్‌వన్ ఉక్కు పరిశ్రమగా ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంట్ కాబోతోంది. కేంద్రం సహకారం ఉండటం వల్లే ఈ ప్లాంట్ సాధ్యమవుతోంది. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన చేస్తామని హామీ ఇచ్చాం. ఇచ్చిన హామీలను 20 నెలల్లో పూర్తి చేశాం. పేజి 2లో ▶



## వంటగ్యాస్ కొరతపై ఆందోళన వద్దు: మంత్రి పార్థసారథి

- వంటగ్యాస్ సరఫరాపై ప్రజలు ఆందోళన చెందొద్దు
- ఇండక్షన్ స్టవ్స్, పైప్ గ్యాస్ వాడకంపై అవగాహన
- 31లోగా పంట నష్టం అంచనాల నివేదికలు ఇవ్వాలి
- మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధరపై చర్యలు
- వాట్సాప్ గవర్నెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**అమరావతి, మార్చి 23 :**
మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం వల్ల గ్యాస్ లభ్యతలో ఇబ్బందులు ఉన్నా, రాష్ట్రంలో సరఫరాపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. గ్యాస్ కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఉండవల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో ఆర్టీజీఎస్ సమీక్ష అనంతరం ఏపీ సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పేజి 2లో ▶

# జగన్ పై షర్మిల రెడ్డి నిప్పులు

- ఆస్తుల కోసం రాజకీయం చేయట్లేదు
- వివేకా హత్యపై సమాధానం చెప్పే దమ్ములేదా
- విజయమ్మ లేఖ అక్షరాల నిజం
- అబద్ధపు ప్రచారాలతో తప్పుదోవ పట్టించలేరు
- వైఎస్ఆర్ ఆశయాల కోసమే నా పోరాటం

**విజయవాడ, మార్చి 23 :**
తాను వివేకా హత్య గురించి మాట్లాడితే వైసీపీ ఆస్తుల గురించి మాట్లాడుతోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి విమర్శించారు. తనకు ఆస్తులు అజెండా కాదని, వాటి కోసం రాజకీయం చేయడం లేదని స్పష్టం చేశారు. విశాఖలో తాను మాట్లాడింది హత్య గురించి అయితే, వైసీపీ మాత్రం ఆస్తుల అంశాన్ని తెరపైకి తెచ్చి అబద్ధాలను ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.




2లో..

## పెట్టుబడులకు గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్: నారా లోకేశ్



- ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు లక్ష మందికి ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు.
- తన పాదయాత్రలో యువత సంక్షేమ పథకాల కంటే ఉద్యోగ అవకాశాలనే ఎక్కువగా కోరుకున్నారని ఆయన గుర్తు చేశారు.

అనకాపల్లి: పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ గమ్యస్థానంగా మారిందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు అనకాపల్లిని ప్రపంచపటంలో నిలుపుతుందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.“ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చంద్రబాబు సంపాదించారు. ఈ ప్రాజెక్టుకు వేగంగా అనుమతులు ఇచ్చిన కుమారస్వామికి ధన్యవాదాలు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని 2019లో ఆదిత్య మిత్తల్‌ను కోరాను. 2024లో ప్రజలు మాకు ఘన విజయం అందించారు. మేం అధికారంలోకి రాగానే స్టీల్‌ప్లాంట్ కోసం మళ్లీ ప్రయత్నాలు మొదలుపెట్టాం. కేవలం జూమ్ కాల్ ద్వారానే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ స్టీల్‌ప్లాంట్ తీసుకురాగలిగాం. నా పాదయాత్రలో కొంతమందిని కలిశాను. వారు సంక్షేమం కోరలేదు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఆర్సెలార్ ప్రాజెక్టు ఉత్తరాంధ్ర స్థితిగతులను మారుస్తుంది” అని మంత్రి లోకేశ్ తెలిపారు.

# మహామానవ విషాదానికి కవిత్వ సాక్ష్యం

'Man is condemned to be free' అని కదా అంటాడు సార్త్ర్. మనిషి స్వేచ్ఛ నుండి తప్పించుకోలేడు. స్వేచ్ఛ కోసం జరిగే పెనుగులాటలో స్వేచ్ఛా పిపాస గల బుద్ధిజీవులే ఈ ప్రపంచాన్ని తమ భుజస్కంధాలపై మోస్తారు. ఈ ప్రపంచం నిత్య ఉనికిలో ఉన్నదంటే అది సృజనాత్మకత, స్వేచ్ఛకై పరితపించే కొంతమంది మనుషుల వల్లనే. మానవ జీవితాన్ని అణచివేసే అనేక మూస సాంప్రదాయ, మూస నియమాల సంకెళ్లను బద్దలుకొడుతూపోవడమే సృజనశీలుడైన, స్వేచ్ఛా పిపాసుడైన మనిషి చేసే నిత్య పరిశ్రమ. అలాంటి మానవ శుద్ధి కర్మాగార కార్మికుడిగా నందిని సిధారెడ్డి గారు ప్రవేశం చేసి చాలా కాలమే అవుతున్నది. దానికోసం ఆయన ఎన్నుకున్న పనిముట్టు కవిత్వం.

కవి అయినా, రచయిత అయినా, ఉద్యమకారుడైనా, బుద్ధిజీవులైనా ఎప్పటికప్పుడు అసత్య ప్రపంచాల పెచ్చులను పెకిలించందే వాస్తవ ప్రపంచం ఆవిష్కరణ కాదు. ఉద్యమకారుడు కవి అయితే, కవి ఉద్యమకారుడు అయితే ఈ ప్రక్రియ మరింత మెరుగ్గా సమాజం ముందు స్పష్టం అవుతుంది. ఉద్యమ కార్యకర్త అయిన కవి మానవ భావోద్వేగాల్లోకి, సమాజ మూలాల్లోకి మరింత లోతుగా వెళ్ళగలరు. ఎందుకంటే సమాజ పరిశీలన కోసం కవి, కార్యకర్త కలిసి చేసే అన్వేషణ సంపూర్ణ సత్యాన్వేషణగా ఉంటుంది. కవిత్వం ప్రపంచంలో మరింత లోతుగా వెళ్లడానికి, మానవ భావోద్వేగాలను అర్థం చేసుకోవడానికి క్షేత్రస్థాయి కార్యకర్త పాత్ర దోహదపడుతుంది. నందిని సిధారెడ్డి లోని కవి, కార్యకర్త కలగలిసి ఆయన కవిత్వాన్ని మానవ వికాస సాధనంగా బహిర్గతం చేశాయి. 'భూమి స్వప్నం'తో సిధారెడ్డి మొదలుపెట్టిన ఈ మానవ సమాజ సంస్కరణ పని 'అనిమేష' వరకు కొనసాగుతూనే ఉన్నది. 'సంభాషణ' (1991)లో చౌరస్తాలో సిగ్నల్ పడ్డప్పుడు కార్ల అద్దాలు తుడిచే పిల్లలను, కార్ఖానాల్లో మగ్గిపోతున్న బాల కార్మికుల జీవితాలను ఎంత లోతుగా చూడగలిగాడో, 'అనిమేష' (2020)లో కరోనా వైరస్ దాడికి చెల్లాచెదురైన మనుషుల జీవితాలను అంతే లోతుగా ప్రేమగా చూడగలిగాడు.సిధారెడ్డి ఉద్యమకారుడిగా ఎంత ముక్కుసూటిగా శాస్త్రీయంగా ఉంటారో కవిగా అంత నిశ్చితాభిప్రాయాలతో ఉంటారు. పదాలను కొద్దిగా కాల్పనికతలోకి ముంచి తీస్తారు. సామాజిక జీవిత సత్యాలను వెల్లడించడానికి సిద్ధపడ్డ కవుల కవిత్వం ఎప్పుడు వాస్తవిక, కాల్పనికతల మేళవింపు తోనే ఉంటుంది.అతిమార్మికతలకు సిధారెడ్డి అత్యంత దూరం. చెప్పేది ఏదైనా సూటిగా గుండెకు తాకుతున్నట్టు చెప్పాలనేది ఆయన సిద్ధాంతం. కవిత్వాన్ని లోతైన మార్మికతల నుండి వాస్తవిక, సంపూర్ణ, ఖచ్చిత, ప్రతిఫల సాధనంగా మలచి, సరళం, స్పష్టం, సామాన్యం చేసేందుకు గొప్ప గొప్పవారు చాలా కృషి చేశారు. చెహొవ్ మాక్సిం గోర్కీకి అస్పష్టతల నుండి దూరం కమ్మని పదేపదే చెబుతుండేవాడు. సిధారెడ్డి కూడా తన దగ్గరివారికి ఇలాంటి సలహాలే ఇస్తూ ఉంటారు. సిధారెడ్డి లాగా చెప్పడం ఒక కళ, వారికే సాధ్యమైన కళ: "పిట్ట ముట్టలేదు/ రావడానికైనా/ ముట్టడానికైనా/ పిట్టలుంటే కదా". ప్రకృతిని పక్షులను కోల్పోయి ఒంటరిగా మిగులుతున్న మనిషి దీనస్థితిని ఇంతకంటే బాగా చెప్పగల కవిత్వ సాధనం ఇంకేమైనా ఉన్నదా?ఒక కళాత్మకత నిర్ధారణను సందేశంగాను, ఉపదేశంగానూ చెప్పడం, సందేశాన్ని కళానిర్మాణంతో కూర్చి, సహజ విషయంగా వెల్లడించడం ఆయనకు మాత్రమే తెలిసిన విద్య. మనిషి, సమాజమే ఆయన కవిత్వం ముడి సరుకులు. మనిషి లేని, సమాజం లేని, మానవత్వం లేని ఊహాతీత పదాల జోలికి ఆయన వెళ్ళలేదు. పెన్నా శివరామకృష్ణ గారు చెప్పినట్టు నాడైనా నేడైనా సామాజిక, రాజకీయ అంశాలకు దూరమైన కవితలను ఆయన రాయలేదు.కరోనా వైరస్ ఒక ప్రపంచ కుదుపు. ఆ కుదుపులో సోలిపోయిన జీవితాలను సిధారెడ్డి లోపలి కవి పట్టుకున్నాడు. "కాళ్ళ కింద నదులే/ కళ్ళ కింద నదులే/ మనిషిని చుట్టుముట్టి ఉక్కిరి బిక్కిరి చేసే" నదులను కవి చూడగలిగాడు. ఆ ఉపద్రవపు తీరొక్క మానవ అంతర్ మదనాలను ఆయన కవిత్వం చేశారు. నూటా పన్నెండు పేజీల 'అనిమేష' నిండా ఉన్నది మనిషి వేదనే. ముంగిలికొచ్చిన వింత విపత్తు ఎంతటి ప్రమాదమో తెలియని గడ్డుస్థితిని ఆయన కవిత్వం చేశారు. కాలం క్యాలెండర్‌కు అడ్డం తిరిగి, విషకోర కాటుకు మానవత్వం కాలిన వాసనను కవిత్వంతో చిత్రీకరించారు.మనిషి చావు బతుకుల అలాంటి దైన్యస్థితిలోనూ పెట్టుబడిదారీ విధానం నిసిగ్గుగా తన వికృత రూపాన్ని ప్రదర్శించింది. శవాల మీద లాభాలను కొల్లగొట్టుకునేందుకు పెట్టుబడి రాబందులు అన్ని రకాలుగా అస్త్రశస్త్రాలను సంధించాయి. ఈ నాటకీయ పరిణామాలు సిధారెడ్డి దృష్టిని దాటిపోలేదు. విజ్ఞుడైన, ప్రజాపక్షపాతి అయిన ఏ కవి దృష్టినీ అవి దాటిపోలేవు. కరోనా శరీరంలో బతుకుతుంది.. సార్వభౌమత్వం పెట్టుబడిలో బతుకుతుంది-- అనే నిజాన్ని గ్రహించినవాడు కాబట్టి ముల్లుని ఆర్థికముల్లే అని తేల్చేశాడు. వ్యాపారం భుజం మీద చేయి వేసి కొత్త రూపం ఎత్తనున్న రాజకీయ వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించాడు. ఎవరికి అర్థం కాని ఈ ఆటలో "ప్రపంచం ప్రయోగశాల/ జీవితం చిక్కులవల" అనే విషయాన్ని విశదీకరించాడు.'అనిమేష' సంపుటి మొత్తం కేవలం కరోనా కవితలే అనుకుంటే పొరపాటే. వ్యాధిగ్రస్త సంక్షోభ సమయంలో మనుషుల మానసిక సంఘర్షణ, వైరస్ పేరుతో దోపిడికి తెగబడ్డ మార్కెట్ పెట్టుబడి శక్తుల యుక్తులు, ఈ విపత్తు ధాటికి చిగురుటాకుల వణికిన సమాజంలోని అట్టడుగు వర్గాలు... ఒకటేమిటి సమస్త మానవాళి భావోద్వేగాలకు, కాదు సమస్త విషయాల సమగ్ర చర్చకు ఇందులో అక్షర రూపం ఇచ్చారు. "స్నేహం చూపడానికి లేదు/ ప్రేమ ప్రకటించడానికి లేదు/ మంటల్లోంచి లేచే మూకుమ్మడి కమురువాసన/ జాలి జాలిగా గాలిలో కలిసిపోతుంది/ గాలికి మొక్కాలె.. గాలి వైరస్‌ను త్యజించింది". పొగిలి వచ్చే దుఃఖాలను నాలుగు గోడల మధ్య అణచివేసుకున్న పరిస్థితులను 'అనిమేష' ద్వారా మనకు గుర్తు చేస్తున్నారు సిధారెడ్డి.

భయం, ఒంటరితనం, భవిష్యత్తు పట్ల అనిశ్చితి ఆ కాలంలో మానవ జీవితాలను కుదిపేసింది. సిధారెడ్డి కవిగా ఆ కాలాన్ని రికార్డు చేశారు. కోవిడ్ కాలంలో ప్రపంచవ్యాప్తంగా చాలా సంకలనాలు వచ్చాయి. ౹ాశీవ్‌తీఋఱఅఎషశీజఱఅ.ఎశీఎ లాంటి వెబ్‌సైట్లు ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ కవిత్వానికి వేదికగా నిలిచాయి. 'ది వాల్ స్ట్రీట్ జర్నల్' లాంటివి కోవిడ్‌పై వచ్చిన విషాద భరిత కవితలను రివ్యూ చేశాయి. జెస్సికా సల్ఫియా లాంటి వారు రాసిన హాస్య భరిత కవిత్వం పెద్ద ఎత్తున వైరల్ అయింది. లాక్‌డౌన్‌లో కష్టాలను, బాధలను పెట్టుబడిదారీ వర్గాలు ఎలా అవకాశంగా తీసుకుంటాయో చెప్పే ఆ కవిత ఆ తర్వాత 'ది వాషింగ్టన్ పోస్ట్'లో పబ్లిష్ అయ్యింది.

# ఆందోళనకరంగా పశ్చిమాసియా పరిస్థితి

మొదటిపేజీ తరువాయి

24 గంటలూ కంట్రోల్ రూమ్స్, హెల్ప్‌లైన్స్ ఏర్పాటు చేశామని, 3.75 లక్షల మంది భారతీయులు క్షేమంగా వెనక్కి వచ్చారని మోదీ తెలిపారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టామన్నారు. పశ్చిమాసియా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఆయిల్, గ్యాస్, ఎరువుల సరఫరాకు హోర్ముజ్ జలసంధి కీలకమని మోదీ చెప్పారు. ఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దేశంలో 60 శాతం ఒఖఉ ఉత్పత్తి చేస్తున్నామని, 41 దేశాల నుంచి ఇంధనం కొనుగోలు చేస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోల్ రిజర్వ్ ఉన్నాయని, హోర్ముజ్ నుంచి మరిన్ని నౌకలు భారత్‌కు వస్తున్నాయని మోదీ వెల్లడించారు. రైల్వేల విద్యుదీకరణతో 180 కోట్ల లీటర్ల డీజిల్ ఆదా అయిందని కూడా మోదీ లోక్ సభలో చెప్పారు. ప్రపంచానికి ఆర్థికమాంద్యం ముప్పు పొంచి ఉందన్న ప్రధాని, భారత్‌పై మాంద్యం ప్రభావం పడకుండా చూస్తున్నామని, ఎలాంటి సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని మోదీ అన్నారు. ఖరీఫ్‌లో రైతులకు డీజిల్ కొరత లేకుండా చూస్తున్నామని, పవర్ ఎ÷-లాంట్స్‌కు కావాల్సినంత బొగ్గు నిల్వలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. గల్ఫ్ సంక్షోభంపై పార్లమెంట్ మొత్తం ఒకే గళం వినిపించాలని మోదీ ఈ సందర్భంగా కోరారు. పశ్చిమాసియా సంక్షోభం.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై, ప్రజలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. భారత్‌కు కూడా సవాళ్లు ఎదురవుతున్నాయి. మనకు ఎక్కువగా గల్ఫ్ నుంచే ముడిచమురు, గ్యాస్ వస్తోంది. యుద్ధం వల్ల ఇతర దేశాలతో జరిగే వాణిజ్యం దెబ్బతింటోంది. పశ్చిమాసియా ప్రాంతంలో దాదాపు కోటి మంది భారతీయులు నివసిస్తున్నారు. వాణిజ్య నౌకల్లోనూ అనేకమంది భారతీయ సిబ్బంది పనిచేస్తున్నారు. వారికి అవసరమైన సాయం అందిస్తున్నాం. భారత దౌత్య కార్యాలయాలు సాధ్యమైనంత తోడ్పాటు అందిస్తున్నాయి. ఈ ప్రాంతంలోని దేశాధినేతలతో ఇప్పటికే రెండుసార్లు మాట్లాడాను అని అన్నారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో భారతీయుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం. యుద్ధం మొదలైనప్పటి నుంచి 3.75 లక్షల మంది భారతీయులు అక్కడి నుంచి స్వదేశానికి చేరుకున్నారు. అదేవిధంగా దాదాపు వెయ్యిమంది విద్యార్థులు తిరిగి వచ్చారు. యుద్ధ ప్రభావిత దేశాల్లో సీబీఎస్ఈ ఇప్పటికే 10, 12వ తరగతి బోర్డు పరీక్షలను రద్దు చేసింది. పశ్చిమాసియా పరిణామాల విషయంలో కేంద్రం ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. అన్ని విధాలా సహాయం అందించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. అలాగే దేశీయంగా ఎల్పీజీ ఉత్పత్తిని పెంచుతున్నాం. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సరఫరా సజావుగా జరిగేలా నిరంతర ప్రయత్నాలు చేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాదారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. గతంలో 27 దేశాల నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకునేవాళ్లం. ఇప్పుడు ఆ సంఖ్య 41కి పెరిగింది. మనవద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయి. వీటిని 65 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా పెంచే దిశగా కృషి చేస్తున్నాం అని వివరించారు. ఇంధనంలో ఇథనాల్ కలపడాన్ని పెంచడం ద్వారా ఏటా ముడి చమురు దిగుమతులను 4.5 కోట్ల బ్యారెళ్ల మేర తగ్గించగలిగాం. ప్రభుత్వ, పారిశ్రామిక రంగాల సంయుక్త కృషితో.. ఈ సంక్షోభం వల్ల తలెత్తే సవాళ్లను దీటుగా ఎదుర్కోగలమనే నమ్మకం ఉంది. యూరియా, ఇతర ఎరువుల విషయంలో రైతులకు సాధ్యమైనంతమేర సాయం అందిస్తూనే ఉంటాం. చర్చలు, దౌత్యం ద్వారా పశ్చిమాసియా సంక్షోభానికి శాంతియుత పరిష్కారం సాధించేలా అన్ని పక్షాలను ప్రోత్సహిస్తున్నాం అని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

# యుద్ధ విస్తరణే ఇరాన్ ప్రధానాస్త్రం!

మొదటిపేజీ తరువాయి

అవసరమైతే యుద్ధాన్ని ఎంత దూరమైనా తీసుకెళ్తానన్న సంకేతాలు ఇవ్వడం ద్వారా ప్రత్యర్థి పక్షాన్ని ఒకింత భయం గుప్పిట్లో టెహ్రాన్ ఉంచుతోంది. తాజా యుద్ధంలో ఇదే ఆ దేశ ప్రధానాస్త్రంగా ఉంది.

**తరచి చూస్తే..**

తాజా యుద్ధంలో మొదటి ఆరు రోజుల్లోనే అమెరికాకు 1,270 కోట్ల డాలర్లు ఖర్చయ్యాయి. ఈ నేపథ్యంలో 20 వేల కోట్ల డాలర్లు ఇవ్వాలని అమెరికా రక్షణ శాఖ.. కాంగ్రెస్‌ను అడుగుతోంది. ముడిచమురు ధరకు అమాంతంగా రెక్కలు వచ్చాయి. ఇరాన్ దాడుల్లో.. ప్రపంచంలోనే అతిపెద్ద సహజవాయు కర్మాగారం రస్ లఫాన్ దెబ్బతింది. ఖతార్‌కు మకుటాయమానమైన ఈ ప్లాంట్ పూర్తిస్థాయిలో తెరుచుకోవడానికి కనీసం ఐదేళ్లు పడుతుంది. దీనివల్ల ఏటా 2వేల కోట్ల డాలర్ల నష్టాన్ని ఆ దేశం మూటగట్టుకోవాల్సి వస్తోంది. మొత్తమ్మీద బహ్రెయిన్ నుంచి అబుధాబీ వరకూ చమురు డిపోలన్నీ చౌకైన ఇరాన్ డ్రోన్ల దాడికి గురవుతున్నాయి. హర్మూజ్ జలసంధి దిగ్బంధంతో చాలా దేశాల్లో చమురు, గ్యాస్ కష్టాలు మొదలయ్యాయి. అంతం ఎప్పుడో తెలియని రీతిలోకి ఈ పోరు జారిపోయింది. ఇది ఏరోజు ఏ మలుపు తీసుకుంటుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది.

**ముందే చెప్పినా..**

తమపై దాడి చేస్తే గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా స్థావరాలపై విరుచుకుపడతామని ఇరాన్ మొదటి నుంచీ హెచ్చరిస్తూనే ఉంది. ఈసారి అమెరికా యుద్ధం మొదలుపెడితే అది ప్రాంతీయ ఘర్షణగా మారుతుందని ఇటీవల మరణించిన ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ గత నెలలో స్పష్టంచేశారు. అయినా ప్రస్తుత ఇరాన్ ప్రతిదాడులు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను విస్మయంలో ముంచెత్తుతున్నాయి. టెహ్రాన్ ప్రతిఘటన సామర్థ్యాన్ని అగ్రరాజ్యం సీరియస్‌గా తీసుకోలేదని దీన్నిబట్టి తేటతెల్లమవుతోంది. తమ ఇంధన మౌలిక వసతులపై దాడి చేస్తే యుద్ధంలో కొత్త దశ మొదలవుతుందని ఇటీవల దాడుల్లో చనిపోయిన ఇరాన్ భద్రతా విభాగం అధిపతి అలీ లారిజానీ హెచ్చరించారు. అయినా ఇరాన్‌లోని సౌత్ పార్స్ గ్యాస్ క్షేత్రంపై ఇజ్రాయెల్ దాడి చేసింది. దీనికి ప్రతికారంగా రస్ లఫాన్‌పై టెహ్రాన్ దాడి చేసింది. తమ వద్ద ఇంకా 'ఆప్షన్లు' ఉన్నాయని, సరైన సమయంలో వాటిని బయటకు తీస్తామని ఇరాన్ ఉన్నతాధికారి ఒకరు ఇటీవల హెచ్చరించారు. గల్ఫ్ ప్రాంతంలోని నిర్లవణీకరణ కేంద్రాల (డీశాలినేషన్ ప్లాంట్లు)పై దాడి వ్యూహం కూడా ఇందులో ఉండొచ్చని భావిస్తున్నారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉండే గల్ఫ్ ప్రాంతంలో చాలాచోట్ల ఈ కర్మాగారాలే ప్రధాన తాగునీటి వనరులు. ఇవి ధ్వంసమైతే పెను సంక్షోభం తప్పదు.

# వంటగ్యాస్ కొరతపై

## ఆందోళన వద్దు: మంత్రి పార్థసారథి

మొదటిపేజీ తరువాయి

ప్రత్యామ్నాయంగా ఇండక్షన్ స్టవ్ లు, పైప్ లైన్ గ్యాస్ కనెక్షన్లు పెంచాలని అధికారులను సీఎం ఆదేశించినట్లు తెలిపారు.

**పంట నష్టం అంచనాలు**

అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోకుండా ఏఐ టూల్స్ ద్వారా ముందస్తు హెచ్చరికలు జారీ చేశామని మంత్రి పేర్కొన్నారు. దీనివల్ల మిర్చి రైతులు తమ ఉత్పత్తులను కాపాడుకోగలిగారని వివరించారు. అకాల వర్షాల పంట నష్టం అంచనాలను ఈనెల 26 నాటికి పూర్తి చేసి, 27 నుండి 29 వరకు రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించాలని ఆదేశించారు. ఈనెల 31 నాటికి పూర్తిస్థాయి నివేదికలను ప్రభుత్వానికి సమర్పించాలని జిల్లా కలెక్టర్లను సీఎం ఆదేశించినట్లు తెలిపారు. బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు.

**మొక్కజొన్న రైతులకు మేలు**

మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పార్థసారథి తెలిపారు. దిగుబడి పెరగడం వల్ల ధర తగ్గిందని, కేంద్రం నుంచి నష్టపరిహారం రాబట్టేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించినట్లు పేర్కొన్నారు. సాంకేతికతను ఉపయోగించి ప్రజల సమస్యలు పరిష్కరించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 1000 వరకు సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**ఇళ్ల మంజూరుపై భరోసా**

రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల కోసం సుమారు 10 లక్షల దరఖాస్తులు అందాయని, వాటిలో 7 లక్షల వరకు అర్హమైనవిగా గుర్తించినట్లు మంత్రి వెల్లడించారు. పీఎంఏవై 2.0 పథకంలో భాగంగా ఇళ్లు లేని వారికి గృహాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పట్టణ ప్రాంతాల్లో ఇళ్ల కోసం ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఐవీఆర్ఎస్ ద్వారా ప్రభుత్వ శాఖల పనితీరును అంచనా వేస్తున్నామని, ప్రజలకు మెరుగైన సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు.

# బియ్యం రవాణాలో కుంభకోణం:

మొదటిపేజీ తరువాయి



"బియ్యం ఎగుమతి కోసం టెండర్లు పిలిచారా నాఫెడ్‌కు అనుమతి ఇవ్వకుండా నామినేషన్ పద్ధతిలో ప్రైవేట్ సంస్థకు ఎందుకిచ్చారో చెప్పాలి. కాకినాడ పోర్టులో 7,500 టన్నుల బియ్యం ఉన్నది నిజమా.. కాదా ఆ పోర్టులో గిడ్డంగి, నిర్వహణ ఛార్జీలు చెల్లిస్తున్నారా లేదా బియ్యం రవాణాలో కుంభకోణం జరిగింది. దీంతో ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగింది. ఈ అంశంపై హౌస్ కమిటీ వేసి నన్ను కూడా సభ్యుడిగా ఉంచాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# పారిశ్రామికాభివృద్ధిలో మరో ముందడుగు

మొదటిపేజీ తరువాయి

ఏ పని తలపెట్టినా బేషరతుగా మద్దతిస్తున్న పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు. ఈ ప్రాజెక్టు తీసుకొచ్చేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేసిన లోకేశ్‌కు అభినందనలు. 5,465 ఎకరాల్లో ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు కాబోతోంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి లభిస్తుంది. ఈ ప్రాజెక్టును రెండు దశల్లో పూర్తి చేస్తాం. ఇవాళ స్టీల్‌ప్లాంట్‌కే కాదు.. స్టీల్ సిటీకి పునాది వేశాం. 2028 డిసెంబర్ నుంచి స్టీల్ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. ఈ ప్లాంట్ ద్వారా ఈ ప్రాంత రూపురేఖలే మారిపోతాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు వెళ్తున్నాం. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రికార్డు స్థాయిలో భూ సేకరణ చేశాం.

దేశంలోనే పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానం. ఏపీలో ఉన్నన్ని వనరులు ఎక్కడా లేవు. అద్భుత విజయాలకు పెట్టుబడిదారులు ఏపీని కేంద్రంగా చేసుకోవాలి. ఇప్పటికే రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. మూడేళ్లలో 22 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. విశాఖను ప్రపంచస్థాయి నగరంగా చేస్తాం. విశాఖ, అమరావతి, తిరుపతిని మూడు రీజియన్లుగా అభివృద్ధి చేస్తాం. రేర్ ఎర్త్ మినరల్స్ హబ్‌గా విశాఖ తయారవుతుంది." అని చంద్రబాబు అన్నారు.

**చంద్రబాబు వల్లే పెట్టుబడులు సాధ్యం: పవన్ కల్యాణ్**

ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్ భూమిపూజలో పాల్గొనడం సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఏపీలో పెట్టుబడులు పెడుతున్న స్టీల్‌ప్లాంట్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ద్వారా లక్షమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలకు అధికంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. "ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్ పెట్టుబడులు మాలో విశ్వాసాన్ని పెంచాయి. పెట్టుబడులు రావాలంటే దార్శనికత ఉన్న నేత కావాలని ఎన్నికల్లో చెప్పాను. లక్ష్మీ మిత్తల్‌ను ఒప్పించి పెట్టుబడులు తీసుకురావాలంటే చంద్రబాబు వల్లే సాధ్యం. రాజకీయ ధురంధరుడు చంద్రబాబు వల్లే పెట్టుబడులు వస్తున్నాయి. అదే విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కూడా చెప్పారు. అత్యాధునిక సాంకేతికతతో దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు కాబోతోంది" అని పవన్ కల్యాణ్ తెలిపారు.

**ఏపీ శరవేగంగా దూసుకుపోతోంది: కుమారస్వామి**

చంద్రబాబు శ్రద్ధ, చొరవతో ఏపీ శరవేగంగా దూసుకుపోతోందని కేంద్ర మంత్రి కుమారస్వామి అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ వల్ల ఏపీ ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. నారా లోకేశ్.. తండ్రికి తగ్గ తనయుడు అని కొనియాడారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల అభివృద్ధి ఏ విధంగా ఉంటుందో చెప్పేందుకు ఏపీనే నిదర్శనమన్నారు. " ఉక్కు పరిశ్రమలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నాం. విశాఖ ఉక్కు పరిశ్రమకు ఆర్థికంగా మద్దతిచ్చాం. విశాఖ ఉక్కు పరిశ్రమలో ఉత్పత్తి పెంచేలా చర్యలు చేపట్టాం" అని అన్నారు.

# హర్మూజ్‌ని దాటి భారత్ దిశగా రెండు ఎల్పీజీ నౌకలు

మొదటిపేజీ తరువాయి



దేశంలో ఇంధన కొరత ఆందోళనల వేళ.. భారత్‌కు చెందిన కొన్ని నౌకలు నెమ్మదిగా హర్మూజ్ జలసంధిని దాటుతుండటం ఒకింత ఉపశమనం కలిగిస్తోంది. తాజాగా రెండు ఎల్పీజీ నౌకలు హర్మూజ్‌ను దాటి అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించాయి.

ఇరాన్‌లోని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (×=+జ) అనుమతితో జగ్ వసంత్, పైన్ గ్యాస్ అనే రెండు ఎల్పీజీ నౌకలు సోమవారం ఉదయం హర్మూజ్‌ను దాటి అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించాయని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. త్వరలోనే ఈ నౌకలు దేశీయ పోర్టులకు చేరనున్నట్లు తెలిపాయి. దీంతో దేశీయంగా వంట గ్యాస్ లభ్యత మరికొంత పెరిగే అవకాశం ఉంది.

నౌక హర్మూజ్ దాటాలంటే రూ.18 కోట్లు ఛార్జి..!

ఉద్రిక్తతల కారణంగా భారత్‌కు చెందిన నౌకలు రోజులతరబడి అక్కడే నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మన నౌకలు సురక్షితంగా హర్మూజ్ దాటేందుకు.. ఇరాన్ అధికారులతో కేంద్రం నిరంతరం సంప్రదింపులు జరిపింది. దీంతో కొన్ని రోజులుగా భారత నౌకలు ఒక్కొక్కటిగా దేశీయ పోర్టులకు చేరుకుంటున్నాయి. అయితే, ఇరాన్ సీనియర్ లీడర్ అలీ లారిజానీ మరణం, ఆ దేశ చమురుక్షేత్రాలపై అమెరికా దాడులు వంటి కారణాలతో నౌకల ప్రయాణానికి అనుమతులు ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది.

# జగన్ పై షర్మిల రెడ్డి నిప్పులు

మొదటిపేజీ తరువాయి

వివేకా హత్యను అవినాష్ రెడ్డి తప్పుదారి పట్టించారని, గుండెపోటు కట్టుకథ ఆయన సృష్టేనని ఆరోపించారు. దీనిపై సమాధానం చెప్పలేక జగన్, భారతి తనపై అపనిందలు వేస్తున్నారని తెలిపారు.

**కట్టుకథలు నమ్మం**

విజయమ్మ రాసిన లేఖపై సమాధానం చెప్పే దమ్ము లేక జగన్ ఇతర నాయకులతో మాట్లాడిస్తున్నారని షర్మిల రెడ్డి ఎద్దేవా చేశారు. ఆ లేఖ నిజం కాకపోతే విజయమ్మే స్వయంగా ఖండించేవారని, కానీ ఆమె అలా చేయలేదంటే అది నిజమేనని పేర్కొన్నారు. వైఎస్ఆర్ భార్యగా ఆమె తన ఆవేదనను లేఖ ద్వారా వ్యక్తం చేశారని, ఆస్తుల్లో సగభాగం ఉండాలని, నలుగురు మనుమలకు సమానంగా పంపిణీ జరగాలని వైఎస్ఆర్ ఆదేశించినట్లు వివరించారని తెలిపారు. ఆస్తుల కోసం తాను కోర్టుకు వెళ్లలేదని, స్వార్థ రాజకీయాల కోసం ఎవరితోనూ చేతులు కలపలేదని స్పష్టం చేశారు.

**విశ్వసనీయత కోల్పోయిన జగన్**

జగన్ తన విశ్వసనీయతను పూర్తిగా కోల్పోయారని షర్మిల రెడ్డి విమర్శించారు. సాక్షి పత్రికలో వైఎస్ఆర్ ఫోటో పెట్టుకుని సత్యమేవ జయతే అంటూ అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. విజయమ్మ లేఖపై జగన్ కు దమ్ముంటే నేరుగా స్పందించాలని డిమాండ్ చేశారు. తాను వైఎస్ఆర్ ఆశయాల కోసం నడుస్తున్న వ్యక్తిని అని, అధికారం కోసం ఎవరి కాళ్లు పట్టుకోవాల్సిన అవసరం తనకు లేదని తెలిపారు. అబద్ధాన్ని వందసార్లు చెప్పినా అది నిజం కాదని, ప్రజలకు అన్ని విషయాలు తెలుస్తున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## రైతుల ముఖాల్లో ఆనందం చూడడమే రైతు పక్షపాతి సి ఎం రేవంత్ రెడ్డి ధ్యేయం

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 23**

ఎల్లారెడ్డిపేటమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య తొలి విడత ఎకరా వరకు భూమి ఉన్న రైతులకు రైతు భరోసా నిధులు జమసిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకంరైతుల ముఖాల్లో ఆనందం చూడడమే రైతు పక్షపాతి అయిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య రైతు జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాసరెడ్డి లు అన్నారు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండులో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి సోమవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి విడత రైతు భరోసా పథకం కింద ఎకరాకు రూ. 6 వేలు చొప్పున రైతుల బ్యాంక్ అకౌంట్‌లలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి ఎకరా వరకు భూమి ఉన్న రైతులకు సిద్దిపేట జిల్లా నర్మెటలో లో ఆయిల్ ఫామ్



ఫ్యాక్టరీని ప్రారంభించిన సందర్భంగా రైతు భరోసా నిధులు బ్యాంకు ఖాతాల్లో జమ చేసినందుకు వారు సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు,రాష్ట్రవ్యాప్తంగా 68,89,955 మంది రైతులకు సంబంధించి మొత్తం 57.44 లక్షల ఎకరాలకు రూ. 3,446.94 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు, అకౌంట్‌లలో రైతు భరోసా పథకం కింద మొత్తం రూ. 9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. తొలి విడతలో ఎకరా వరకు భూమి ఉన్న రైతులకు రైతు భరోసా నిధులు జమ కానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏ



ఏం సి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామిరెడ్డి, సర్పంచులు కల్లూరి బాపురెడ్డి కిషన్ ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఏ ఎం సి డైరెక్టర్ గుల్లపల్లి లక్ష్మారెడ్డి, గణపతి నాయక్ సూడిది రాజేందర్ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపూరి రాయిశం గుప్తా రాములు బండారి బాల్రెడ్డి నంది కిషన్ గోగూరి శ్రీనివాస్ రెడ్డి సాయి ప్రేమ్ గుర్రాల రాజిరెడ్డి రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కుంభాల సుధాకర్ రెడ్డి సిరిపురం మహేందర్ సంతోష్ జనార్ధన్ వంగ శ్రీకాంత్ రెడ్డి సూర వెంకటీ ఎల్లా గౌడ్ బాలచందర్ యాదవ్, ఇమామ్ బాయి చందు జంగ బుచ్చిరెడ్డి బాబాన్న కస్తూరి ప్రవీణ్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు సత్యనారాయణ రమేష్ గౌడ్ గుడ్ల శ్రీనివాస్ సోషల్ మీడియా ప్రతినిధి ఇలియాస్ బాబా తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలి: మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య

**•డీహెచ్‌పీఎస్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల మనోహర్ అధ్యక్షతన**

**ఎల్కతుర్తి మార్చి 23(జనసముద్రం)**

భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించినప్పటికీ, వాటి అమలులో ఇంకా లోపాలు ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య అన్నారు. దళితులు, బలహీన వర్గాలు తమకు రాజ్యాంగం కల్పించిన హక్కులను సాధించుకోవాలంటే ఐక్యంగా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) హనుమకొండ జిల్లా రెండవ మహాసభలు ఆదివారం స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయంలో నిమ్మల మనోహర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరుపాక అనిల్ కుమార్ జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన పోతరాజు సారయ్య మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సమానత్వం,



స్వేచ్ఛ వంటి రాజ్యాంగ విలువలు ప్రతి వ్యక్తి జీవితంలో ప్రతిబింబించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే వాస్తవ పరిస్థితుల్లో దళితులపై వివక్ష, దాడులు, భూసంబంధ సమస్యలు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు దళిత సంక్షేమానికి కేటాయించిన నిధులను పూర్తిగా వినియోగించి, విద్య, ఉపాధి, భూహక్కుల రంగాల్లో అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టాన్ని కఠినంగా అమలు చేసి బాధితులకు తక్షణ న్యాయం అందించాలని కోరారు. దళిత యువత విద్యలో ముందుకు రావడం, చైతన్యంతో హక్కుల సాధన కోసం పోరాడడం అత్యవసరమని సారయ్య సూచించారు. సమాజంలో సమానత్వం నెలకొల్పాలంటే ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను గౌరవించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర రెండవ మహాసభలు ఏప్రిల్ 17, 18 తేదీలలో వరంగల్ నగరంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి సుమారు 500 మంది ప్రతినిధులు హాజరుకానున్నారని చెప్పారు. దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టేపాక రవి, రెంటాల దేవా, రాజారపు రత్నం, సందీప్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీలను సిజ్ చేయాలి.

**•ఆశ్వాపురం తహశీల్దార్ కి తుడుందెబ్బ , ఆదివాసీ సంఘాల వినతిపత్రం.**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

అశ్వపురం మండల పరిధిలోని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, అసైన్డ్ , ప్రభుత్వ భూముల్లో 1/70 వన్ ఆఫ్ సెవెంటీ చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరులు నిర్వహిస్తున్న ఇటుక బట్టీలపై వా= , ఎల్ టి ఆర్ 6 ఏ , వాల్ట , బాలకార్మిక నిర్మూలన చట్టం తదితర కేసులతో పాటు పీడి యాక్ట్ నమోదు చేస్తూ ఆశ్వాపురంలో ఉన్న దాదాపు సుమారు 70 ఇటుక బట్టీలను సీజ్ చేయాలని తహశీల్దార్ కి సోమవారం వినతి పత్రం ఇచ్చిన తుడుందెబ్బ , ఆదివాసీ సంఘాలు. ఈ సందర్భంగా ఐకాస రాష్ట్ర కన్వీనర్ వాసం




రామకృష్ణ దొర, ఆల్లెం కోటి తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్కొంటూ,.. మండలంలో కొంత మంది గిరిజనేతరులు సిండికేట్ గా ఏర్పడి అసైన్డ్, ప్రభుత్వ భూములను ఆక్రమించి ఒడిస్సా, ఛత్తీస్ ఘడ్ వలస ఆదివాసీలను తీసుకొచ్చి బాలకార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుంటూ ఇటుక బట్టిలను నిర్వహిస్తున్నారని చెరువులల్లో పూడికను అనుమతి లేకుండా రాత్రి వేలల్లో మట్టి తోలకలు చేస్తున్నారని ప్రభుత్వ ఇందిరమ్మ ఇళ్ళకు అధిక రేట్లు వసూలు చేస్తున్నారాన్నరు. పైవాటన్నింటిపై అక్రమ వ్యవహారాన్ని ప్రశ్నించే అధివాసి ప్రజా సంఘాల నాయకులపై కొంత మంది బినామీ ఆదివాసీలతో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. పై ఇటుక బట్టిలన్నింటికి సిండీకేట్ గా వ్యవహరిస్తూ కోట్లాది రూపాయల ప్రభుత్వ ఖజానానీ గండి కొడుతున్న గిరిజనేతరులు మర్రి మల్లారెడ్డి, కొండల రావు పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో,తాటి మధు, తుడుందెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గుమ్మడి రామ్ కుమార్ భద్రాద్రి కొత్తగూడెం తుడుందెబ్బ నాయకులుపాయం సూరయ్య మరియు తదితరులు పాల్గొన్నారు. ఆదివాసీ ఉద్యమభివందనలతో..ఆల్లెం కోటి, తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు సెల్: 9848553277.

## భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు యువకులు ఉద్యమించాలి...

**•డ్రగ్స్ గంజాయి వ్యతిరేక సమాజాన్ని నిర్మిద్దాం..**

**ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్న నాయక్.**

**దామరచర్ల మండలం.మార్చి 23.(జనసముద్రం న్యూస్):**

మండల కేంద్రంలో షాహిద్ భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్న నాయక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు,ఇట్టి సందర్భంగా మాట్లాడుతూ భగత్ సింగ్ స్వాతంత్ర్య సమరయోధుడు,సోషలిస్ట్ విప్లవకారుడు బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడారు లాహోర్ కుట్ర కేసులో భాగంగా అసెంబ్లీలో బాంబు విసిరి బ్రిటిష్ పాలకులచే 23 మార్చి 1931న ఉరితీయబడ్డారు,ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చారు,ఆయన ధైర్యం,దేశభక్తి ఇప్పటికీ ప్రేరణగా నిలుస్తాయని కాబట్టి ఆయన స్ఫూర్తితో విద్యార్థులు తమ ప్రాథమిక హక్కు అయినా విద్యా కోసం పోరాడాలని ఇప్పుడు ఉన్న ప్రభుత్వాలు వాళ్ల స్వార్థ రాజకీయాల కోసం నూతన విద్యా విధానాన్ని



తీసుకువచ్చి విద్యారంగం పైన బలవంతంగా రుద్దుతుందని విద్యార్థులు ఈ యొక్క విద్యా విధానాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు,అదేవిధంగా భగత్ సింగ్ తన చివరి దశలో నన్ను ఉరితీయవద్దు కాల్చి చంపండి అని అన్నారు అంటే తన దేశం పైన చివరి శ్వాస విడవాలని తన సంకల్పంతోటి అలా అన్నారు కాబట్టి విద్యార్థులు చదువుకునే దశలో అంతటి సంకల్పంతో విద్యారంగంలో ముందుకు వెళ్లాలని అదేవిధంగా యువత భగత్ సింగ్ ఆశయాలతో ముందుకు సాగాలి మాదకద్రవ్యాల పై వ్యతిరేకంగా పోరాడాలని ఈ సమాజాన్ని డ్రగ్స్ వ్యతిరేక సమాజంగా తీర్చిదిద్దే బాధ్యత ఈ యువత పైన ఉందని కాబట్టి డ్రగ్స్ నిర్మూలన చేసే కర్తవ్యాన్ని భగత్ సింగ్ తెగువతో యువత తీసుకొని చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో అనిల్,అరుణ్,నరేష్, మోహన్,శివ,దత్తు, గాంధీ,పార్థు,అఖిల్, సాత్విక్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీలను సిజ్ చేయాలి...






**మణుగూరు ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కి తుడుందెబ్బ , ఆదివాసీ సంఘాల వినతిపత్రం.**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

అశ్వపురం మండల పరిధిలోని అక్రమ అటవీ కలప ఉపయోగిస్తూ నిర్వహిస్తున్న సుమారు 70 ఇటుక బట్టిలను అటవీ చట్టాల ఉల్లంఘన క్రింద వెంటనే సీజ్ చేయాలని సోమవారం నాడు మణుగూరు అటవీ డివిజనల్ అధికారికి వినతిపత్రం ఇచ్చిన తుడుందెబ్బ , ఆదివాసీ సంఘాలు. ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్లెం కోటి, ఆదివాసీ ఐకాస రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర పేర్కొంటూ,.. ఆశ్వాపురం మండలంలో నిబంధనలకు విరుద్ధంగా రాత్రి వేలల్లో సీతారాంపురం, గొందిగూడెం, తుమ్మల చెరువు , జగ్గారం తదితర గ్రామాల్లో అటవీ కలపను ఉపయోగిస్తూ ఇటుక బట్టిలను నిర్వహిస్తున్నారు. వీటి వల్ల కోట్లాది రూపాయల అటవీ కలపను తరలిస్తున్నారు. అటవీ హద్దుల పరిధిలో కూడా ఇటుక బట్టిలను నిర్వహిస్తూ న్నారు. పై ఇటుకబట్టిలన్నింటికి అటవీ కలపను అక్రమంగా తరలిస్తున్నందుకు వాటిని సీజ్ సీజ్ చేయాలని ఎఫ్ డి ఓ ఫారెస్ట్ డివిజనల్ అధికారి ని కోరడం జరిగింది. ఎఫ్డిఓ అక్రమ కలప రవాణాను నివారిస్తు అటవీ హద్దుల్లో ఉన్న ఇటుక బట్టిలను సీజ్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాటి మధు, తుడుందెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గుమ్మడి రామ్ కుమార్భ భద్రాద్రి కొత్తగూడెం తుడుం దెబ్బ నాయకులు పాయం సూరయ్య మరియు తదితరులు పాల్గొన్నారు. ఆదివాసీ ఉద్యమభివందనలతో..ఆల్లెం కోటి, తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు సెల్: 9848553277.

## మల్కాజ్‌గిరిలో మహానుభావులకు ఘన నివాళులు ..

**మల్కాజ్‌గిరి23 మార్చి (జన సముద్రం న్యూస్):**

**మానవసేవే మాధవసేవ గ్రూప్ ఆధ్వర్యంలో సోమవరం మల్కాజ్‌గిరి నియోజకవర్గం,**

గౌతమ్ నగర్ డివిజన్‌లో షాహిద్ భగత్ సింగ్ 95వ వర్ధంతి, తెలంగాణ సమాజ కవి సిద్ధప్ప వరకవి 42వ వర్ధంతి సందర్భంగా నివాళి కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా పాల్గొన్న సభ్యులు ఇద్దరు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగం, సిద్ధప్ప



వరకవి తన కవిత్వం ద్వారా సమాజంలో కలిగించిన చైతన్యాన్ని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు, మహానుభావుల ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ముఖ్యంగా యువత వీరి జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి రాజు, ఇస్తారి, సాంబరాజు, భాస్కర్, మహేష్ ముదిరాజ్, చైతన్య, భారత్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుని కి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చి 23 :**

ఎల్లారెడ్డిపేట మండల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కుంభాల సుధాకర్ రెడ్డి ని ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించింది మండల అధ్యక్షులు కుంభాల సుధాకర్ రెడ్డి తో పాటు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన మండల కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వంగల శ్రీకాంత్ రెడ్డి ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కొండ లింగంపల్లి గ్రామానికి చెందిన జంగపద్మారెడ్డిని రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన గోగూరి చిన్న శ్రీనివాస్ రెడ్డిలను శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండా డి రామిరెడ్డి డైరెక్టర్ గుల్లపల్లి లక్ష్మారెడ్డి గణపతి నాయక్ రాజన్నపేట సర్పంచ్ బాపురెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి బండారి బాల్రెడ్డి నంది కిషన్ గుర్రాల రాజురెడ్డి మూర్తి వెంకటేష్ రమేష్ గౌడ్ జనార్ధన్ చందు సంతోష్ ప్రతాపరెడ్డి తదితరులు ఏకగ్రీవంగా గెలుపొందిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు

## పిఆర్సి పెండింగ్ డి ఎ లను వెంటనే ప్రకటించాలి

## టిపియూఎస్ రాష్ట్ర అధ్యక్షులు వో డ్నాల రాజశేఖర్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 23**

మహబూబాబాద్ జిల్లా లో కేంద్రంలో టిపియూఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిబోయిన గోపికృష్ణ గారి ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో టిపియూఎస్ రాష్ట్ర అధ్యక్షులు వోడ్నల రాజశేఖర్ మాట్లాడుతూ పిఆర్సి ను వెంటనే ప్రకటించి అమలు చేయాలి రిటర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి గత ప్రభుత్వం చేసిన తప్పులే మళ్ళీ ఈ ప్రభుత్వం చేస్తుంది అని గుర్తు చేశారు




తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలకలపల్లి పెంటయ్ మాట్లాడుతూ పెండింగ్ డి ఎ లు మరియు పెండింగ్ బిల్లుల వెంటనే చెల్లించాలి 317 బాధితులకు న్యాయం చేయాలి 190 జీవో డిప్యుటేషన్ లను పూర్తి చేయాలి ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు సిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలి అని డిమాండ్ చేశారుటి పి యు ఎస్ రాష్ట్ర కల్చరల్ వింగ్ కన్వీనర్ జిల్లా వాణి దేవి మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుంది ఆకునూరు మురళి కమిషన్ ద్వారా ఉపాధ్యాయులు జీతాలు గురించి మాట్లాడటం ఉపాధ్యాయులను బాద్యులు చేయడం ను తీవ్రంగా ఆక్షేపించారు ఎన్ ఈ పి 2020 అమలు చేయాలి అని టి పి యు ఎస్ రాష్ట్ర శాఖ డిమాండ్ చేస్తున్నది ఈ కార్యక్రమంలో టి టి యు ఎస్ మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిబోయిన గోపికృష్ణగారు జిల్లా ఉపాధ్యక్షురాలు వనం పద్మ మానుకోట మండల అధ్యక్షులు మాధవరావు,కురవి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు కందగట్ల వెంకటరమణ సాంబశివ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# రైతు పక్షపాతి మన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

- వారం రోజుల్లో మక్కల కొనుగోలు కేంద్రానికి ఎమ్మెల్యే హామీ
- మార్కెట్ మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్



చొప్పదండి (జనసముద్రం న్యూస్): ఆరుగాలం చెమటోడ్చి కష్టపడి పనిచేసే పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు ఎలాంటి అవస్థలు పడకుండా వారి ధాన్యాన్ని దర్జాగా గిట్టుబాటు ధరకు అమ్ముకొని రైతులు లాభాలు గడించి రైతే రాజుగా జీవించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారని, మొక్కజొన్న పంట కోతకు వచ్చే సమయం వచ్చినందున రైతులు తమ పంటను తొందరపడి తక్కువ ధరలకు అమ్ముకోకుండా ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధరకు అమ్ముకొని ఎక్కువ లాభాలు గడించాలనే సదుద్దేశంతో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులో మక్కలు కొనుగోలు కేంద్రాన్ని వారం రోజుల్లోపు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చారని మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో మహేష్ మాట్లాడుతూ గతంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన విధానాన్ని అంతేకాకుండా వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న స్థలం రైతుల ధాన్యం పోసుకోవడానికి సరిపోక ఇబ్బందులు పడుతున్న తరుణంలో రైతులు మార్కెట్ చైర్మన్ మహేష్ ని కలిసి తమ గోడు వెళ్ళబుచ్చుకోగా ఆ విషయాన్ని మేడిపల్లి సత్యం విన్నవించగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ లో ఉన్న స్థలాన్ని కూడా ధాన్యం ఆరబోసుకోవడానికి కలెక్టర్ మరియు పై అధికారులతో మాట్లాడి రైతుల పక్షాన నిలబడి రైతు పక్షపాతి గా నిలిచారు. ఇప్పుడు కూడా రైతులు అడిగిన కోరికను రైతుల పక్షాన ఎమ్మెల్యే గారికి విన్నవించడంతో వారు సానుకూలంగా స్పందించి వారం రోజుల్లోపు మార్కెట్ యార్డ్ లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తానని హామీ ఇవ్వడం హర్షించదగ్గ విషయమని, రైతుల పక్షాన మార్కెట్ కమిటీ తరపున ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ పెరుమాండ్ల రవీందర్ ఈర్లస్వామి చిలుక సంజీవ్ పత్తిపాక నరేష్ యాంసాని సాంబమూర్తి పాల్గొన్నారు.

# భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

- బలాస్టి రమేష్, టిపిటిఎఫ్ జిల్లాఅధ్యక్షులు



మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 23

మహబూబాబాద్ జిల్లాలో భారతదేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయసులోనే ఉరికంబాన్ని ఎక్కిన దేశభక్తులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతిని టిపిటిఎఫ్ మహబూబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ సెంటర్లో గల భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి, కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ మాట్లాడుతూ బ్రిటిష్ పరాయి పాలనకు వ్యతిరేకంగా, స్వాతంత్ర్యం కోసం ఉరితాడును ముద్దాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ మరణించి 95 సంవత్సరాలు అయినప్పటికీ వారి పోరాట స్ఫూర్తి నేటికీ కొనసాగుతుందన్నారు. భగత్ సింగ్ లాంటి పోరాట చైతన్యం కలిగిన యువతరం ఈ దేశానికి అవసరం అన్నారు. సామ్రాజ్యవాదం, మరొక పక్క పెట్టుబడిదారీ విధానం వారి మధ్య జరుగుతున్న ఆధిపత్యం మూలంగా మూడో ప్రపంచ యుద్ధానికి పరిస్థితులు దారితీస్తున్నాయన్నారు. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఖండించాల్సిన భారత ప్రభుత్వం అమెరికాకు తలొగ్గిందని ఆరోపించారు. రాష్ట్రంలో, దేశంలో చమురు, గ్యాస్ ధరలు విపరీతంగా పెరుగుతూ ప్రజల జీవనం స్తంభించే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. మరో పక్క రాష్ట్రంలో, దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత పెడదారిన పడుతుందన్నారు. భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం రాచకొండ ఉపేందర్, గణపురం బిక్షపతి, సారెడ్డి రామలింగారెడ్డి సోమ విష్ణువర్ధన్, బి అంజయ్య, ఏ బాబురావు,గౌరె శ్రీనివాస్, ఏ గోవర్ధన్, కె వెంకటేశ్వర్లు, దబ్బ నరేష్, విఎండి రఫీక్, కోడెం శ్రీనివాస్, తీగల రమేష్, జబర్లాల్, వెంపటి విజయరాజ్, ధరావత్ మోహన్, బి ప్రకాష్ సుజాత, నేలపోగుల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు జనాభా దామాషా ప్రకారం చట్టసభలో రిజర్వేషన్ లు కల్పించాలి...

- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్..



దామరచర్ల మండలం.మార్చి 23.(జనసముద్రం న్యూస్): మార్చి 30,31వ తేదీల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం చట్టసభలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టబోయే పార్లమెంట్ ముట్టడిని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటికి ఒక బీసీ బిడ్డ కదిలి వచ్చి విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ పిలుపునిచ్చారు,మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగా వాడుకుంటున్నారు తప్ప బీసీలను విద్యా,ఆర్థిక,రాజకీయ రంగాల్లో అభివృద్ధి చేద్దామని అధికారంలో ఉన్న ఏ రాజకీయ పార్టీ ప్రభుత్వం ఆలోచించకపోవడం సిగ్గుచేటని దేశంలో ఉన్నటువంటి అన్ని రాజకీయ పార్టీలు ఆయా రాజకీయ పార్టీల స్వార్థం కొరకు అధికారంలోకి రాకముందు బీసీలను ఉత్తేజపరిచే ప్రకటనలు చేస్తూ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను రాజకీయంగా అణగదొక్కే ప్రయత్నాలు చేస్తూ బీసీల పట్ల వివక్ష ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు,అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్లు 42 శాతం కల్పిస్తామని ఏదైతే హామీ ఇచ్చినారో అట్టి రిజర్వేషన్లను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు అయినటువంటి ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికలలో అమలు చేసి బీసీలకు న్యాయం చేసి తమ చిత్తశుద్ధి ని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీనారాయణ, ఆంజనేయులు యాదవ్,రమేష్ గౌడ్,నాగయ్య, శ్రీను, రామకృష్ణ గౌడ్,శ్రీనివాస్,శ్రీనివాస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మైనంపల్లిహనుమంతరావు

- కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి రూ. 2 లక్షల సాయం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల హామీలి



మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మార్చ్ 23

మల్కాజిగిరి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరుపేదల ఆపద్బాంధవుడు, మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు మరోసారి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. వినాయక్ నగర్ 137డివిజన్, సాయి నగర్ బస్తీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిడుగు వెంకటేష్ కురుమ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించారు.

ఈ విషయం తెలుసుకున్న మైనంపల్లి హనుమంతరావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ కోసం, ప్రజల కోసం అంకితభావంతో పనిచేసిన నాయకుడిని కోల్పోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు.?అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న వెంకటేష్ కురుమ వారి కుటుంబానికి తక్షణ సహాయంగా మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా రూ. 2,00,000 (రెండు లక్షల రూపాయల) నగదును తన సొంత నిధుల నుండి అందజేశారు.

కేవలం ఆర్థిక సాయంతోనే ఆగకుండా, ఆ కుటుంబానికి శాశ్వత నివాసం కల్పించే దిశగా.. వారికి రెండు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రభుత్వం ద్వారా ఇప్పిస్తానని ఈ సందర్భంగా మైనంపల్లి మాట ఇచ్చారు. కష్ట కాలంలో అండగా నిలిచిన తమ ప్రియతమ నేత మైనంపల్లి హనుమంతరావుకు వెంకటేష్ కురుమ కుటుంబ సభ్యులు మరియు స్థానిక నేతలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వ పథకాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి,

- భీమారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ జి. సుబ్బారెడ్డి,



జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 23: కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు ప్రజల సామాజిక భద్రతకై ప్రవేశపెడుతున్న పథకాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భీమారం బ్రాంచ్ మేనేజర్ జి. సుబ్బారెడ్డి, అన్నారు, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకంలో 436 రూపాయలతో ఇన్సూరెన్స్ లో పేరు నమోదు చేసుకున్న భీమారం గ్రామానికి చెందిన భూక్య శ్రీనివాస్, గత కొన్ని రోజుల క్రితం గుండె పోటుతో మరణించడంతో, నామనిగా ఉన్న మృతుని భార్య భూక్య వనితకు రెండు లక్షల రూపాయల చెక్కును సోమవారం రోజున బ్యాంకు వద్ద అందజేశారు, ఈ కార్యక్రమంలో క్షేత్ర పర్యవేక్షణ అధికారి వి. రామచంద్ర, బ్యాంక్ అధికారులు డి. మనోజ్ కుమార్, కె. సతీష్ కుమార్, పి. ఎస్. వై, తేజస్వి, ఆర్. గణ కామేష్, పాల్గొన్నారు

## లచ్చ నాయక్ చిత్రపటానికి మంత్రి సీతక్క,డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళీ నాయక్, గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ నివాళి





- హుస్సేన్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పిన సీతక్క, ఉమా మురళీ నాయక్..
- లచ్చ నాయక్ మృతి పట్ల జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధుల సంతాపం..

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 23

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ పితృవియోగం పట్ల జిల్లా వ్యాప్తంగా తీవ్ర సంతాపం వ్యక్తమవుతోంది. ఆయన తండ్రి జాటోత్ లచ్చ నాయక్ ఇటీవల కన్నుమూయడంతో గూడూరు మండలం మచ్చర్ల గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో సోమవారం మచ్చర్లకు చేరుకున్న రాష్ట్ర మంత్రి సీతక్క, డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళీ నాయక్ లచ్చ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. హుస్సేన్ నాయక్ కుటుంబ సభ్యులను మంత్రి సీతక్క, ఉమా మురళీ నాయక్ పరామర్శించి వారిని ఓదార్చారు. తండ్రిని కోల్పోవడం అత్యంత బాధాకరమని, ఈ క్లిష్ట సమయంలో కుటుంబం అంతా ధైర్యంగా ఉండాలని వారు కోరారు. ఒక ఆత్మీయ నాయకుడి కుటుంబంలో జరిగిన ఈ నష్టం తమను కలిచివేసిందని పేర్కొంటూ తమ సానుభూతిని తెలిపారు ఈ పరామర్శలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్, వైస్ చెర్మన్, వ్యాప్తంగా ఉన్న కార్పొరేటర్లు, సర్పంచులు, వార్డు సభ్యులు మరియు వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి లచ్చ నాయక్ సేవలను స్మరించుకున్నారు. గ్రామానికి వచ్చిన ప్రతి ఒక్కరూ హుస్సేన్ నాయక్ పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకుంటూ, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# డిండిలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు



జనసముద్రం న్యూస్ మార్చి 23: డిండి :- నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని సిపిఐ ప్రజాభవన్ లో సోమవారం ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో షాహిద్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ ల 95వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని వారి చిత్రపటాలకు సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శైలేష్ తో పాటు ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యనమల నవీన్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్ కుమార్ లు మాట్లాడుతూ నేటి యువత కుల,మత రాజకీయాలను ప్రోత్సహించకుండా భగత్ సింగ్ ఆశించిన సమాజ నిర్మాణం కోసం,యువత నడుం బిగించాలని వారన్నారు. అన్యాయాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని,ప్రజల హక్కులను కాపాడబడతాయని అదే వారికిచ్చే ఘనమైన నివాళులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ గోనకొల్ గ్రామ కార్యదర్శి కాంపల్లి శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ డిండి మండల కార్యదర్శి కళ్లెం సిద్దు,ఎండి ఆదిల్,నూతనకంటి ఆంజనేయులు,వెల్తూరి నాగార్జున్, వెంకటేష్, నవీన్, చంద్రయ్య, శ్యామ్,రేనయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి,

భీమారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ జి. సుబ్బారెడ్డి,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 23:

కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు ప్రజల సామాజిక భద్రతకై ప్రవేశపెడుతున్న పథకాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భీమారం బ్రాంచ్ మేనేజర్ జి. సుబ్బారెడ్డి, అన్నారు, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకంలో 436 రూపాయలతో ఇన్సూరెన్స్ లో పేరు నమోదు చేసుకున్న భీమారం గ్రామానికి చెందిన భూక్య శ్రీనివాస్, గత కొన్ని రోజుల క్రితం గుండె పోటుతో మరణించడంతో, నామనిగా ఉన్న



మృతుని భార్య భూక్య వనితకు రెండు లక్షల రూపాయల చెక్కును సోమవారం రోజున బ్యాంకు వద్ద అందజేశారు, ఈ కార్యక్రమంలో క్షేత్ర పర్యవేక్షణ అధికారి వి. రామచంద్ర, బ్యాంక్ అధికారులు డి. మనోజ్ కుమార్, కె. సతీష్ కుమార్, పి. ఎస్. వై, తేజస్వి, ఆర్. గణ కామేష్, పాల్గొన్నారు

# పారిశుధ్య కార్మికునికి సన్మానం



జనసముద్రం న్యూస్ మార్చి 23: డిండి :- నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం ఎర్రారం గ్రామ పంచాయతీ పరిధిలోని కామదేను గౌరారం గ్రామంలో పారిశుధ్య కార్మికుడు కొండ్రపల్లి సైదులు నిత్యం గ్రామంలో ప్రజల అవసరాల అనుగుణంగా పారిశుధ్య పనులు సక్రమంగా చేస్తూ,మంచి నీటి ట్యాంక్,సీసీ రోడ్లను నిత్యం పరిశుభ్రంగా ఉంచుతూ గ్రామ పరిసరాలను పారిశుధ్య పనులు చేస్తూ ఉత్తమ పారిశుధ్య కార్మికుడిగా సేవలందిస్తున్నందుకు గాను ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామ వార్డు సభ్యులు దర్శనం విష్ణు సోమవారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నెపాక లాలయ్య,బంగారి సాయిలు,పట్ల చెన్నకేశవులు,శంకర్,నిరంజన్, జోగు ఆంజనేయులు, ముదిగొండ వెంకట్,పట్ల వెంకటరమణ,ఏడ్పుల శివ,వేణు, సిద్దు,కిరణ్,సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# మా వార్డు మా భాద్యత

# మా వార్డుని ఆదర్శ వార్డ్ గా తీర్చిదిదుత్తం.

- అని ప్రతిజ్ఞ పునినా కేసముద్రం మున్సిపాలిటీ 8వ మరియు 9వ వార్డ్ ప్రజలు
- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ కోరిక మేరకు మొదలైన మార్పు.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 23**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని 8వ మరియు 9వ వార్డుల ప్రజలు ఈరోజు ఒక ముఖ్యమైన సామూహిక తీర్మానం చేశారు. రోడ్డు భద్రత, యువత భవిష్యత్తు మరియు సమాజ శ్రేయస్సు దృష్ట్యా, వార్డుల నివాసితులు అందరూ కలిసి కొన్ని కీలక నిర్ణయాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.మొన్న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో లో జిల్లా లోని



అన్ని గ్రామాల సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు, చైర్మన్ లతో నిర్వహించిన మన ఊరు మన బాత్యత కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్ కోరిక మేరకు ప్రజలు ప్రజాప్రతినిధులు తీర్మానం చేసుకువడం జరిగింది.ఈ సందర్భంగా వార్డు ప్రజలు మాట్లాడుతూ, ఇకపై తమ వార్డుల్లో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నిర్ణయించుకున్నారు. అలాగే కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని అంగీకరించారు.అదేవిధంగా, తమ వార్డుల్లో గంజాయి వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తూ, ఎవరూ గంజాయి వంటి మత్తు పదార్థాల వాడకం వైపు వెళ్లకూడదని సంకల్పించారు. ఇప్పటికే అలాంటి అలవాట్లు ఉన్నవారిని గుర్తించి, వారికి కౌన్సెలింగ్ మరియు రీహాబిలిటేషన్ చర్యలు చేపట్టి, మంచి మార్గంలో నడిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు.తమ వార్డ్ యందు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటామని నిర్ణయం తీసుకున్నారు.ఈ నిర్ణయాలతో తమ వార్డులను సురక్షితమైన, ఆరోగ్యకరమైన మరియు ఆదర్శప్రాయమైన సమాజంగా తీర్చిదిద్దాలని వార్డు ప్రజలు సంకల్పించారు. అందరూ ఒకే మాట మీద ఉండి, ఈ తీర్మానాలను కచ్చితంగా అమలు ఏప్రిల్ 2 నుండి 15 రోజుల పాటు అందరికి హెల్మెట్ వాడడం ఒక అలవాటు గా మారేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, యువత, పెద్దలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి,






- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 23, 2026:**

10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షా కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక పరీక్షల నిమిత్తం మంచిర్యాల జిల్లాలో 48 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థుల సౌకర్యార్థం త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వెలుతురు, ఫ్యాన్లు, మూత్రశాలలు, అత్యవసర నిమిత్తం అవసరమైన మందులు, వైద్య సిబ్బంది నియమించడం జరిగిందని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి గిరిజనుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి,

- తెలంగాణ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డా. జస్టిస్ షమీమ్ అక్తర్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 23, 2026:**

ఆదివాసి గిరిజనుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డా. జస్టిస్ షమీమ్ అక్తర్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండల పరిధిలో ఆదివాసీ గిరిజనులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్య, వైద్య సేవలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు అంశాలను అధికారులతో కలిసి పరిశీలించారు. మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి కల్పిస్తున్న సదుపాయాలు, తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ మానవ హక్కుల కమిషన్ కమిషన్ చైర్మన్ డాక్టర్. జస్టిస్ షమీము అక్తర్, మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు కూడ ముఖ్యమే అని, విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. ప్రతి రోజు పాఠశాలలో క్రీడలు ఒక భాగంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యా బోధన తీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి అభ్యాసనా సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, శు ద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ ఆశ్రమ





ఉన్నత పాఠశాలలలో 10వ తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థుల 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రిలోని రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వారి ఆరోగ్య స్థితిగతులు, ఇతర వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాల బలోపేతం దిశగా అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు.

కవ్వాల్ వెదురు ఉత్పత్తులు, శిక్షణ కేంద్రాన్ని సందర్శించి శిక్షణ కేంద్రంలో తయారు చేసిన రకరకాల వెదురు ఉత్పత్తులను పరిశీలించారు. అడవిలో లభించే వనరులను వినియోగించుకుని వెదురు ఉత్పత్తుల ఉత్పాదకతను పెంపొందించి అభివృద్ధి చెందేలా ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. జన్నారం మండలంలోని ఆదివాసి గిరిజనులు అడవిలో దొరికే వెదురు, తునికాకు, ఇప్పపువ్వు తదితర వాటిపై ఆధారపడి జీవిస్తున్నారని, జీవనోపాధిని కల్పిస్తూ వారి సంక్షేమానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జన్నారం పరిధిలో నెలకొన్న పలు సమస్యలపై ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు, జన్నారం ఆరోగ్య కేంద్రంలో త్రాగునీరు, వీల్ చైర్, ఇతర సౌకర్యాలపై టి పి సి సి రాష్ట్ర ప్రతినిధి, జన్నారం మండలంలో కోతుల బెడదను తొలగించాలని, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరుతూ జన్నారం అభివృద్ధి కమిటీ ప్రతినిధులు వినతి పత్రాలు అందజేశారు.జన్నారం మండల కేంద్రానికి విచ్చేసిన తెలంగాణ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డా. జస్టిస్ షమీమ్ అక్తర్ ను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, సబ్బండ కులాల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమాలలో మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గూడూరి శ్రీనివాసరావు, మంచిర్యాల డి.టి.డి.ఓ. రమాదేవి, ఏటీడీఓ సురేష్, ఇన్చార్జి తహసిల్దార్ నేరెళ్ల రామ్మోహన్, గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీరాజం, ప్రిన్సిపల్ రామస్వామి, ఉపాధ్యాయులు కాంతారావు, ప్రభుత్వ వైద్యాధికారులు ఉమాశ్రీ, లక్ష్మి, పోలీస్, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మార్చ్ 23**

మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజిగిరి డివిజన్‌కు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీశ్ గౌడ్ తో కలిసి ఆయన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమని, బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.?లబ్ధిదారుల వివరాలు:?మల్కాజిగిరి డివిజన్‌కు చెందిన 9 మంది లబ్ధిదారులకు మొత్తం ?2,18,500 విలువైన చెక్కులను అందజేశారు.

క్రమసంఖ్య లబ్ధిదారుని పేరు కాలనీ మంజూరైన మొత్తం

1 సిహెచ్. అశోక్ బాలసరస్వతి నగర్ 24,000

2 ఎం. భవ్య సాయికృష్ణ కాలనీ 60,000



3 ఆర్. శ్రీనివాస్ మారుతినగర్ 26,500

4 ఆర్. బాలలక్ష్మి శివపురికాలనీ 20,500

5 జి. అరుణ వర్ధారెడ్డి కాలనీ 17,000

6 బి. సాయి మాధురి చింతల్ బస్తీ 6,000

7 బి. పుష్ప ఓల్డ్ మల్కాజిగిరి 19,500

8 టి. జోసఫ్ శారదనగర్ 13,500

9 టి. హర్షిత శారదనగర్ 31,500

మొత్తం 2,18,500

ఈ కార్యక్రమంలో మురుగేష్, అమీనుద్దీన్, భాగ్యానంద, ప్రభాకర్ గౌడ్, నర్సింగ్ రావు, వాసు, నవీన్ మరియు ఇతర ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాడి రైతులు పశువులకు తప్పనిసరిగా టీకా వేయించాలి,





మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 23, 2026:**

పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేయించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో జిల్లా పశు సంవర్ధక, పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల సంచార వాహనాన్ని జిల్లా పశువైద్య శాఖ అధికారి యాకుబ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ పాడి రైతుల ఆర్థిక అభివృద్ధి, పశువుల సంక్షేమం దిశగా ప్రభుత్వం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, మార్చి 10వ తేదీ నుండి ఏప్రిల్ 9వ తేదీ వరకు 8వ విడత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాడి పశువులు, మేకలు, గొర్రెలు, పౌల్ట్రీ ఫారాలలో గాలికుంటు వ్యాధి నివారణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పశు వైద్యాధికారులు అందుబాటులో ఉన్నారని, పాడి రైతులు తమ పశువులకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 23, 2026:**





ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన రాపల్లి పరమేష్ తాను పంబాల (ఎస్. సి.) కులానికి చెందిన వాడను అని, తనకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కులగణన ప్రకారం గ్రూప్ 1 ఎస్. సి. పంబాలగా కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన మునిగంటి భాస్కరాచారి తాను ఆర్ ఒ ఆర్ పాలసీ క్రింద ప్రభుత్వం కేటాయించిన భూమిని సదరు యజమాని వద్ద నుండి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దస్తావేజు ద్వారా కొనుగోలు చేశానని, తన అవసరాల నిమిత్తం విక్రయిస్తుండగా సదరు భూమి నిషేధిత జాబితాలో ఉందని తెలుపుతూ పెండింగ్ నెంబర్ జారీ చేశారని, తాను ఇట్టి ప్లాటును విక్రయించేందుకు ఎన్ ఓ సి జారీ చేయగలరని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన తేజ్ ప్రకాష్ అగర్వాల్ తన పట్టా పాస్ పుస్తకంలో సవరణ కొరకు దరఖాస్తు చేసుకున్నానని, సవరణ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం నెల్కి వెంకటాపూర్ గ్రామానికి చెందిన నెల్కి వనజ తన తండ్రి పేరిట గల భూమిని తనకు తెలియకుండా పట్టా మార్పిడి చేయకూడదని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండల చుట్టుపక్కల గ్రామ రైతులు తాము సన్నరకం వడ్లను కొనుగోలు కేంద్రాలలో విక్రయించామని, బోనస్ డబ్బులను ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం సింగాపూర్ గ్రామానికి చెందిన మార్త నారాయణ తన భూమిని శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ మైన్ లో కోల్పోయానని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూర్ పట్టడానికి చెందిన బాల లింగయ్య మంచిర్యాల సీనియర్ సివిల్ కోర్టులో కొనసాగుతున్న వ్యవసాయ భూములకు సంబంధించి రైతు బంధు, పంట రుణాలను నిలుపుదల చేసి మంజూరు చేసిన వాటిని రికవరీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 23:**

ప్రజలు ఎదుర్కొంటు న్న సమస్యలు పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు జైపూర్ తహసిల్దార్ వనజా రెడ్డి, ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ, అన్నారు, సోమవారం రోజున జైపూర్ తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణికి వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు,



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం ,మార్చి,24,2026

# మాజీ డ్రైవర్ కుటుంబంపై ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు ఆత్మీయత





**గన్నవరం, జనసముద్రం ప్రతినిధి సురేష్**
**కృష్ణా జిల్లా, గన్నవరం నియోజకవర్గం,**

తన ఎదుగుదలలో తోడున్న వారిని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు ఎన్నడూ మరువరని మరోసారి నిరూపితమైంది. నిడమానూరు పర్యటన ముగించుకుని వస్తుండగా, రోడ్డుపై తన మాజీ డ్రైవర్ జూటూరి సురేష్ కుటుంబాన్ని గమనించిన ఎమ్మెల్యే, వెంటనే తన కాన్వాయ్‌ను నిలిపి వారితో ముచ్చటించారు.

ప్రోటోకాల్ ఆడంబరాలు పక్కన పెట్టి, రోడ్డు పక్కనే సురేష్ కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించారు. సురేష్ కుమార్తెల చదువుల గురించి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, వారు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశీర్వదించారు.

పదవులు శాశ్వతం కాదని, నమ్మకంగా పనిచేసిన వ్యక్తులు మరియు ఆత్మీయ సంబంధాలే ముఖ్యం అని యార్లగడ్డ పేర్కొన్నారు.

ఎమ్మెల్యే హోదాలో ఉండి కూడా తన పాత సిబ్బందిని గుర్తుంచుకుని పలకరించడంపై స్థానికులు మరియు సురేష్ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# బండారగూడెంలో భగత్ సింగ్ 95వ వర్ధంతి

**బాపులపాడు, మార్చి 23: జనసముద్రం ప్రతినిధి సురేష్**

మండలంలోని బండారగూడెం గ్రామంలో సోమవారం విప్లవ వీరుడు భగత్ సింగ్ 95వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకుడు బర్రె లెనిన్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం అతిపిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ పోరాట పటిమను కొనియాడారు. నేటి తరానికి ఆయన ఆశయాలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# పి జి ఆర్ ఎస్ కు రెండు అర్జీలు

**తూర్పుగోదావరి/సీతానగరం/మార్చి 23/జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు రెండు అర్జీలు అందినట్లు ఎంపీడీవో ఎం. భారతి తెలిపారు. చీపురుపల్లి – రాపాక మధ్య డంపింగ్ యార్డ్ వద్ద రోడ్డు ఇబ్బందికరంగా ఉందని, కొత్త రోడ్డు నిర్మించాలని చిన్న కొండేపూడికి చెందిన పి. ఈశ్వరుడు అర్జీ ద్వారా కోరాగా, తమ నివాస స్థలం ఆక్రమణకు గురైందని, రీ–సర్వే నిర్వహించాలని రఘుదేవపురానికి చెందిన పి. శాంతికుమారి అర్జీ సమర్పించారు. అందిన అర్జీలను సంబంధిత అధికారులకు పంపడం జరిగిందని భారతి తెలిపారు.

# డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ జల దినోత్సవం






**తూర్పుగోదావరి/సీతానగరం/మార్చి 23/జనసముద్రం న్యూస్ :**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజమండ్రి ప్రభుత్వ అటానమస్ కళాశాల కెమిస్ట్రీ అధ్యాపకులు డా. ఉగ్గ సాయి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, నీటి ప్రాముఖ్యతను మరియు పొదుపుగా వినియోగించుకోవాల్సిన పద్ధతులను విద్యార్థులకు వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. చిట్టి బాబు సాయికృష్ణను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. నాగేశ్వరావు, డా. మాధవ్, సుబ్బారావు, డా. సుధామయి, అలేఖ్య, మీనాక్షి, వాణి,వెంకటేష్, శివ ప్రసాద్, ఫణింద్ర కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వేట్లపాలెం బాధితులకు 'సాధన మహిళా మండలి' చేయుత





**తూర్పుగోదావరి/సీతానగరం/**
**మార్చి 23/ జనసముద్రం న్యూస్ :**

గత నెల వేట్లపాలెం బాణసంచా కేంద్రం పేలుడు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన 30 మంది కూలీల కుటుంబాలను ఆదుకునేందుకు సాధన మహిళా మండలి ముందుకొచ్చింది. సోమవారం ఆయా

కుటుంబాలకు పునరావాస సహాయాన్ని పంపిణీ చేశారు. బాధిత కుటుంబాలకు అండగా నిలిచేందుకు సాధన మహిళ మండలి ప్రతి కుటుంబానికి 26 కేజీల నాణ్యమైన బియ్యం బస్తా, 25 రకాల నిత్యావసర సరుకులతో కూడిన కిట్, కుటుంబ అవసరాలకు సరిపడా తాజా కూరగాయలు అందజేశారు.

ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు పసలపూడి సుజ్ఞాన కుమారి మాట్లాడుతూ, సర్వస్వం కోల్పోయిన పేద కుటుంబాలకు సామాజిక బాధ్యతగా అండగా ఉంటున్నామని తెలిపారు. పురుషోత్తపట్నం కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ, జిల్లావ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటోందని అన్నారు.

ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంపీడీవో పి. వెంకటరత్నం, ఎం.ఈ.ఎఫ్ నాయకులు తాతపూడి వెంకటేష్, గోరింట అబ్బులు, అడ్వకేట్లు కొత్తపల్లి ప్రసాద్, కొండేపూడి ఉదయ్ కుమార్ మరియు స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయాలు కొనసాగిద్దాం.



**కుక్కునూరు, 23 మార్చి**

కుక్కునూరు: కుక్కునూరు మండలంలో ఏఐఎస్ఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం విప్లవకారుడు భగత్ సింగ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె. లక్ష్మయ్య మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలని,యువతలో దేశభక్తిని పెంపొందించుకోవాలని కోరారు.దేశ స్వాతంత్య సాధన కోసం బ్రిటిష్ వారితో భగత్ సింగ్, సుఖ్దేవ్,రాజ్ గురులు అనేక పోరాటాలు చేశారని,పిన్న వయసులోనే వారిని బ్రిటిష్ ప్రభుత్వం ఉరితీసిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సారంగి. శౌర్య, ప్రేమ కుమార్, నాగవంశీ, సాయికిరణ్, రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ తెలుగు జర్నలిస్టులకు 'ఉగాది పురస్కారాలు - 2026'

**- 40 విభాగాలకు దరఖాస్తుల ఆహ్వానం**
**- రెండు తెలుగు రాష్ట్రాల జర్నలిస్టులకు అవకాశం**
**- మహిళా జర్నలిస్టులకు ప్రత్యేకంగా 5 పురస్కారాలు**
**- దరఖాస్తుకు చివరి తేదీ 05, ఏప్రిల్ 2026**
**- వివరాలు వెల్లడించిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు**






**విజయవాడ జనసముద్రం ప్రతినిధి సురేష్**

ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తూ.. అక్షరాయుధాలతో సమాజాన్ని చైతన్యపరుస్తున్న జర్నలిస్టులను గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు పేర్కొన్నారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు కార్యక్రమం లో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతిభావంతులైన తెలుగు జర్నలిస్టులకు పురస్కారాలు అందజేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కేవలం నిరసనలు, పోరాటాలకే పరిమితం కాకుండా, వృత్తిపరంగా జర్నలిస్టులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో 2023లో ఈ పురస్కారాల ప్రక్రియను ప్రారంభించామన్నారు. గత మూడేళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, విజయవాడ నగరాల్లో అత్యద్భుతంగా కార్యక్రమాలను నిర్వహించామని,

ఈ ఏడాది (2026) కూడా ఈ వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించబోతున్నామని వివరించారు. గతంలో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు గారు, సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ గారు, సుప్రీంకోర్టు పూర్వపు చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ గారు వంటి మహనీయుల చేతుల మీదుగా ఉత్తమ తెలుగు జర్నలిస్టులకు పురస్కారాలు అందజేశామని, ఈ ఏడాది కూడా అంతే స్థాయిలో గొప్పగా నిర్వహించేందుకు ప్రయతిస్తున్నట్లు వెల్లడించారు. మొత్తం 40 విభాగాలకు గాను 50 మంది జర్నలిస్టులకు ఉత్తమ జర్నలిస్టు పురస్కారం అందజేయనున్నట్లు తెలిపారు. అందులో మహిళా జర్నలిస్టులకు ప్రత్యేకంగా 5 పురస్కారాలు ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు రాజకీయంగా, పాలనాపరంగా విడిపోయినా జర్నలిస్టులు మాత్రం విడిపోలేదు అని, అందుకే మేమంతా తెలుగు జర్నలిస్టులం అని గర్వంగా చెబుతున్నామన్నారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం జర్నలిస్టుల ఐక్యతకు సంక్షేమానికి కృషి చేస్తుందని, ఇటువంటి కార్యక్రమాలు ప్రతియేటా నిర్వహిస్తామని తెలిపారు. ప్రతిభ కలిగిన జర్నలిస్టులను గుర్తించి, సమాజానికి మెరుగైన జర్నలిజాన్ని అందించడమే తమ సంఘం లక్ష్యమన్నారు.

వృత్తి పట్ల నిబద్ధత, అంకితభావం కలిగిన జర్నలిస్టులకు ఈ పురస్కారాలు మరింత ఉత్తేజాన్నిస్తాయని రంగనాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాలెంపాటి శ్రీనివాస్, బోడపాటి సుబ్బారావు, హనుమంతాచారి, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గజ్జలశ్రీనివాస్, మేనం శ్యామ్, గడ్డం సత్యనారాయణ తదితరులు ఈ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి కన్వీనర్ లుగా వ్యవహరిస్తున్నారు.

ఇట్లు..,
మీడియా కోఆర్డినేటర్,
తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం.
7036602022, 9866001612

# సహనం,సంతోషం, ప్రేమ, దయ,కరుణ కలయికే రంజాన్ మాసం....హాఫీజ్ హసీన్ ఇక్బాల్..

**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**

నెలరోజుల కటోర ఉపవాస దీక్షల అనంతరం రంజాన్ పండుగను ఈరోజు భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకుంటున్నామని ముస్తాబాద్ జామియా మస్జిద్ ఇమామ్ హాఫీజ్ హసీన్ ఇక్బాల్ ముస్తాబాద్ ఈద్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలు సందర్భంగా సందేశం ఇచ్చారు. ఆయన తన సందేశంలో ముస్లింలు విధిగా పాటించవలసిన ఐదు నియమాలలో రంజాన్ నెలలో 30 రోజులపాటు ఉపవాసం ఉండడం కూడా ఒకటని,

ఈ నెలరోజుల ఉపవాస దీక్షల వల్ల పేదవాడి ఆకలి బాధ ఎలా ఉందో తెలుస్తుందని, దాతృత్వం సహనం సోదరుభావం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

ప్రతి ఒక్క ముస్లిం పండగకు ముందు విధిగా పిత్ర ను ప్రస్తుతం 130 రూపాయలుగా నిర్ణయించి విధిగా ప్రతి ఒక్కరు దానం చేయాలని,





అంతేకాకుండా తన సంపాదనలో 2.5% పేదవారికి జకాత్ రూపంలో అందజేయాలని పేర్కొన్నారు. ఈ పవిత్ర మాసంలోనే ఖురాన్ అవతరించిందని, దానిని ప్రతి ఒక్కరూ చదివి అర్థం చేసుకోవాలని విధిగా ఆచరించాలని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు.

ఈ ప్రత్యేక ప్రార్థనల యందు ముస్తాబాద్ కొండపావులూరు, పురుషోత్తపట్నం, సవారిగూడెం, రైల్వే కాలనీ, సూరంపల్లి, ఇండస్ట్రియల్ ఏరియా నుండి పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొనడం జరిగింది.

ప్రార్థనల యొక్క ఏర్పాట్లను ముస్తాబాద్ జాంబియా మస్జిద్ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు

# పండు ఆశయాలను ప్రెస్ క్లబ్ ద్వారా నెరవేర్చాలి



**- అధ్యక్షుడు మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటు**
**- పాత్రికేయుల అభివృద్ధికి ఆఖరి రోజు వరకు కృషి చేసిన వ్యక్తి పండు**

**గోకవరం.జన సముద్రం న్యూస్ మార్చి 23.**

ది గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రౌతుపండు అకాల మరణం పాత్రికేయ రంగానికి తీరని లోటని, జిల్లా వ్యాప్తంగా తనకున్న పరిచయాలతో ది గోకవరం ప్రెస్ క్లబ్ అభివృద్ధికి పండు అహర్నిశలు కృషి చేశారని, పలువురు సీనియర్ పాత్రికేయులు గుర్తు చేశారు . సోమవారం గోకవరంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో ఏర్పాటుచేసిన సంతాప సభలో పండు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుడుపూడి పార్థసారథి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని పాత్రికేయులందరినీ సంఘటితం చేసి, వారందరి అభివృద్ధికి పండు చేసిన కార్యాచరణ మరిచిపోలేనిదని అన్నారు. సామాజిక సేవ పట్ల పండు చూపించిన చొరవ గొప్పదని ప్రసంసించారు. ది గోకవరం ప్రెస్ క్లబ్ ద్వారా పండు ఆశయాలను నెరవేర్చే విధంగా పాత్రికేయ సభ్యులు మెలగాలని సూచించారు. గోకవరంలో ది గోకవరం ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన మొదటి రోజు నుండి సంఘ అభివృద్ధికి, సభ్యుల ప్రాథమిక హక్కులను కాపాడటానికి జిల్లా, రాష్ట్ర నాయకులతో తరచూ సంప్రదింపులు జరిపే వారిని, పండు అకాల మరణం తోటి పాత్రికేయులకు తీరని లోటని ఏపీడబ్ల్యుజే రాష్ట్ర కార్యదర్శి మండెల శ్రీరామ్మూర్తి అన్నారు. ఉన్నత ఆశయాలు ఉన్న పండు కుటుంబ సభ్యులకు పాత్రికేయులంతా అండగా ఉండాలని సూచించారు. ది గోకవరం ప్రెస్ క్లబ్ లో ఉన్న సభ్యులందరికీ కనీస అవసరాల కల్పనకు పండు శక్తి వంచన లేకుండా కృషి చేశారని , దాని ఫలితమే జిల్లాలోనే మంచి ప్రెస్ క్లబ్ ఏర్పాటు , జర్నలిస్టులకు నివాస స్థలాల కల్పన సాధ్యమైందని ది గోకవరం ప్రెస్ క్లబ్ కార్యదర్శి కర్రి శివరామకృష్ణ అన్నారు. తమ అధ్యక్షుడు మృతి తమకు తీరని దుఃఖాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. గోకవరం, కోరుకొండ, దేవీపట్నం తదితర మండలాలకు చెందిన పాత్రికేయులు, పిఆర్వోలు, వివిధ జర్నలిస్టు సంఘ నాయకులు పండు సంతాప సభలో పాల్గొని, నివాళులర్పించారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి చర్యలు తీసుకోండి

## ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ను కోరిన ఏపీఎంపీఏ నాయకులు

**విజయవాడ, మార్చి 23: జనసముద్రం ప్రతినిధి సురేష్**

జర్నలిస్టుల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవడంతో పాటు నగరంలో జర్నలిస్టులకు ప్రత్యేక ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏపీ ఎంపీ ఏ) ప్రతినిధులు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. సోమవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నగర, జిల్లా అధ్యక్షులు తాళ్లూరి అనిల్ కుమార్, బొడ్డు విజయ్ కుమార్ అధ్యక్షతన రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాఖమూరి మల్లికార్జునరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు యేమినేని వెంకటరమణ, రాష్ట్ర కోశాధికారి మత్తి శ్రీకాంత్, రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి చైతన్య తో పాటు నగర, జిల్లా నాయకులు కలెక్టర్‌ను కలిసి రెండు మెమోరాండంలను సమర్పించారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలోనే అత్యధికంగా అక్రిడిటేషన్లను పారదర్శకంగా నిర్వహించి

అందజేసినందుకు కలెక్టర్‌కు శాలువా కప్పి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ సేవలను ప్రశంసించారు. వినతిపత్రాల్లో ప్రధానంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్, నివాస



స్థలాలు, బ్యాంకు రుణాలపై సబ్సిడీలు కల్పించడంతో పాటు నగరంలో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ప్రెస్ క్లబ్ భవనం ఏర్పాటు చేయాలని స్పష్టంగా కోరారు. జర్నలిస్టులు సమావేశాలు, చర్చలు, వృత్తి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రెస్ క్లబ్ ఎంతో అవసరమని పేర్కొన్నారు. అలాగే 2026–27 ఆర్థిక సంవత్సరంలో అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులకు ప్రత్యేక రాయితీలు కల్పించాలని సూచించారు. జిల్లాలో సుమారు 2000 మంది పైగా జర్నలిస్టులు ఉన్నప్పటికీ వారికి తగిన సదుపాయాలు అందడం లేదని తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు మేలు జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు వేల్పుల ప్రశాంత్,కోటా రాజా నాయకులు శ్రీధర్, ఎన్ శ్రీనివాసరావు, ప్రభాకర్, ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు మరకాల గోపి, ప్రధాన కార్యదర్శి సూర్యప్రకాశ్, కోశాధికారి మల్లెల శ్రీనివాసరావు, మెటికల శ్రీనివాసరావు, తోట ప్రసాద్,రవి, రాంబాబు కృష్ణారెడ్డి, వైడీపీ రెడ్డి, ఎస్కే వలి, శ్రీధర్ రాజా, మల్లి సర్వేశ్వరరావు, మైలవరం నియోజకవర్గ జాయింట్ సెక్రటరీ పామర్తి సత్య, కార్యదర్శి మల్లాది తిరుపతిరావు, జిల్లా జాయింట్ సెక్రటరీ మన్నే సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు.

## మాధవరం రాముల వారి కళ్యాణం లో పాల్గొన్న శ్రీనివాసరాజు..





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 23:**
ఒంటిమిట్ట మండలం మాధవరం గ్రామంలో బో డగల వంశీలకు చెందిన ప్రసిద్ధిగాంచిన శ్రీరామ మందిరంలో సోమవారం రాములవారికి జరిగిన కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. వందలోదిమంది భక్తులు గ్రామానికి చెందిన ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
బోడగల కుటుంబాలకు చెందిన వారి ఆహ్వానం మేరకు రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ ఇంచార్జ్ ఎల్లటూరు శ్రీనివాసరాజు ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు మాజీ రాష్ట్ర డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య, ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు మామిళ్ళ ఈశ్వరయ్య ఒంటిమిట్ట మండలం సింగల్ విండో మాజీ అధ్యక్షులు నందిమండలం శ్రీనివాసరాజు, టిడిపి రాష్ట్ర డాక్టర్ సెల్ కార్యదర్శి డాక్టర్ గాద, శివకుమార్, మాధవరం నాయకులు చింత గింజలు సుబ్రమణ్యం, బో డుగుల చంద్రబాబు సూర్య బాబు, బోడగల రామ్మోహన్, మాజీ జెడ్పిటిసి బోడగల అనంతరామయ్య, బోడుగుల హరి, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ధర్నా



**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, మార్చి 23;**
సీపిఐ పార్టీ ఆధ్వర్యంలో నేడు అనగా 24.3.2026 మంగళవారం ఉదయం నర్సరావుపేట పట్టణంలోని సిపిఐ కార్యాలయం నుండి ఎంఆర్ఓ కార్యాలయం వరకు ధర్నా జరుగును. అందులో భాగంగా సోమవారం నరసరావుపేట పట్టణంలో మైకు ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ మండల నాయకులు కోయ శీను, మహిళా సమైక్య కార్యదర్శి ఎస్.దేవి కాలిక, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## కుందుర్పి లో 25న విమాన గోపుర కలశ ప్రతిష్ట.



**కుందుర్పి మార్చి 23, జనసముద్రం న్యూస్ :**
కుందుర్పి లో స్థానిక గుమ్మటం శివాలయంలో ఈ నెల 25న బ్రహ్మ ముహూర్త సమయం 5:25 నిమిషాలు లో గోపార కలస ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈనెల 24న ఉదయం ఏడు గంటలకు గణపతి పూజ తొలత గంగపూజ 10 గంటలకు స్వస్తి వాచనం పంచాగవ్యం ఋత్వకరణం, రక్షాబంధనం కలస స్థాపన, జలతివాసం మహాస్థాపనం, సాయంత్రం ఐదు గంటలకు గణపతి హోమం, వాస్తు హోమం, రక్షజ్ఞ హోమం, ధ్యానాది వాసం పుష్పాతి వాసం, వాస్తది వాసం, సభాసాయా ధివాసం హోమము.మహా మంగళారతులు నిర్వహిస్తారు. 25న ఉదయం బ్రహ్మ ముహూర్తంలో ఐదు 25 నిమిషాలకు విమాన గోపుర ప్రతిష్ట. ప్రాణ ప్రతిష్ట కలశ వాస్యం వృధాగా హోమం బలహరణ పూర్ణ వృతాంగ హోమం. కుంబాభి షేకం, జ్వాలా దర్శనం.మహా మంగళహారతులు, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి భక్తాదులు, ప్రజలందరూ తమ ఆలయానికి ఆర్థిక సహాయ, సహకారం అందించిన వారందరును విరివిగా విచ్చేసి పరమేశ్వరుని స్వామి కృప పాత్రలు కావాలని ఆలయ కమిటీ సభ్యులు,ఆ గ్రామస్తులు,గ్రామ సర్పంచ్ ధర్మకర్తలు పిలుపునిచ్చారు. ఈ కలశ ప్రతిష్ట నిర్మాణంకోసం భక్తాలు ఎవరైనా ఆర్థిక వితరణ చేసి దాతృత్వాన్ని చాటుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## మాద ఆదినారాయణ బౌతికకాయానికి నివాళులర్పించిన సుగవాసి ప్రసాద్ బాబు





**రాయచోటి జనసముద్రం న్యూస్ మార్చి 23**
రాయచోటి మండలం, గొర్లందేడు గ్రామం, చెర్లోపల్లెకు చెందినమాద శ్రీనివాసులు తండ్రి మాద ఆదినారాయణ అనారోగ్యంతో మరణించిన . విషయం తెలుసుకున్న రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్‌బాబు,చెర్లోపల్లెలోఆదినారాయణ పార్థివదేహానికి సందర్శించి ఘన నివాళులర్పించారు.
అనంతరం దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## శ్రీ కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి





**రాయచోటి జనసముద్రం న్యూస్ మార్చి 3**
అన్నమయ్య జిల్లా,రాయచోటి మున్సిపాలిటీలోని చిత్తూరు రోడ్ లో గల ఎస్టీ కాలనీ నందు శ్రీ శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ...ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి కి పురోహితులు వేద ఆశీర్వచనం చేశారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీ కోదండ రామస్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు..ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు బోనమల ఖాదరవల్లి, మాజీ కౌన్సిలర్ మిట్ట సంజీవరెడ్డి,జయరాం రెడ్డి, డీలర్ శివారెడ్డి,పజిల్ మరియు టీడీపీ నాయకులు,కార్యకర్తలు భక్తులు హాజరయ్యారు...

## ఆర్యవైశ్య నూతన అధ్యక్షుని ప్రమాణ స్వీకార కార్యక్రమం లో పాల్గొన్న అనిల్ కుమార్



**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 23;**
మాచర్ల పట్టణంలోని కోదండ రామాలయం నందు జరిగిన ఆర్యవైశ్య నూతన అధ్యక్షుని ప్రమాణ స్వీకార కార్యక్రమం లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తో పాటు మాచర్ల పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రెండు రోజులు శిక్షణ తరగతులు...

**కుక్కునూరు, 23 మార్చి , జనసముద్రం ప్రతినిధి మణికంఠ**
ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి ఉపాధి కూలీలకు వేతనాలు సక్రమంగా ఇవ్వాలని, ఉపాధి హామీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది . మండలంలోరెండు రోజుల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా స్థాయి శిక్షణ తరగతులలో భాగంగా సోమవారం నాడు మండల కేంద్రంలోని సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో ఎస్ మహంకాళి అధ్యక్షతన శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి.
ఈ శిక్షణ తరగతుల సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రవి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలో వచ్చిన తర్వాత ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి పేదల పొట్ట కొట్టిందని విమర్శించారు. చట్టంలో ఉన్న పని హక్కుని పని భద్రతను కోల్పోయే విధంగా నూతన చట్టం తయారు చేసిందని దీనివలన గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు అన్ని వర్గాల కార్మికులకు దళితులు గిరిజనులకు ఉపాధి లేకుండా పోతుందని మండి పడ్డారు . ఉపాధి హామీచట్టానికి రెండు లక్షల కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు ఇప్పటికే రాష్ట్రంలో కూటమిప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి నిధులు కేటాయింపులో కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు పేదల ఉపాధిని దెబ్బతీసే విధంగా కేంద్ర లో మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని



దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని మండి పడ్డారు. పోలవరం ప్రాజెక్టునిర్వాసితుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పాలకవర్గాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. కాంటూరు కాకి లెక్కలతో సంబంధం లేకుండా
నిర్వాసితులందరికీ ఒకేసారి పునరావాస, ఇంటి పరిహారపు పరిహారం ఒకేసారి ఇవ్వాలని, పూర్తిపరిహారము చెల్లించి నిర్వాసితులను తరలించే ప్రాంతంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాకే నిర్వాసితులను ఇక్కడి నుండి తరలించాలని అప్పటివరకు ప్రాజెక్టు పనులు నిలిపివేయాలన్నారు. ఒకే ప్రాజెక్టు కింద నిరాశ్రయులవుతున్న నిర్వాసితులకు పరిహారం చెల్లింపులో మార్పులు ఉండటం సరికాదన్నారు. చింతూరు, ఎటపాక, కూనవరం, వి ఆర్ పురం మండలంలోని 18 సంవత్సరములు నిండిన యువతి యువకులకు 2022 కటాఫ్ తేదీగా ప్రకటించి, కుక్కునూరు వేలేరుపాడు మండలాల యువతీ యువకులకు 2017 జూన్ 30 కట్ ఆఫ్ తేదీగా నిర్ణయించడం సరికాదన్నారు. నిర్వాసితులను ఇక్కడి నుండి తరలించే నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి యువకునికి పరిహారం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ముంపు మండలాల నిర్వాసితులకు ఆయా కాలనీలలో ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు . కాలనీలో పనులు లేక మౌలిక వసతులు లేక హాస్పిటల్, పాఠశాలలు, స్మశాన వాటికలు లేక నిర్వాసితులు ఇబ్బందులు పడుతునా ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో నిర్వాసితులను , వ్యవసాయ కార్మికులను ఏకం చేసి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వాసితుల సమస్యలపై రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకు సన్నద్ధం అవుతుందని తెలిపారు. ఈ శిక్షణ తరగతుల సందర్భంగా వ్యవసాయ కార్మికు సంఘం జెండాను సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వై నాగేంద్రరావు ఆవిష్కరించగా ఈ రాజకీయ శిక్షణ తరగతులను రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రారంభించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ వెంకటేశ్వర జిల్లా కమిటీ సభ్యులు వీర్రాజు రాము నాయకులు సాయి కృష్ణ సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు షేక్ ఖాసిం, బుయ్యన్న శ్రీను, మేడిపల్లి బాబు, కోట మోహన్రావు, గిరిజన సంఘం మండల నాయకులు లక్ష్మయ్య, డివైఎఫ్ఐ మండల నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఒంటిమిట్ట జెండా మాను వీధిలో తీవ్ర నీటి సమస్య పంచాయతీ సెక్రటరీకి స్థానికుల వినతి

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 23:**
ఒంటిమిట్ట జెండా మాను వీధి పరిసర ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా తాగునీటి సమస్య తీవ్రంగా నెలకొంది. పంచాయతీ ద్వారా సరఫరా చేస్తున్న నీరు సక్రమంగా అందకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతానికి చెందిన ముస్లిం పెద్దలు సోమవారం పంచాయతీ కార్యదర్శి కిషోర్‌ను కలిసి వినతిపత్రంసమర్పించితమ సమస్యను వివరించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం, ఉర్దూ పాఠశాల వెనుక వైపు ఉన్న వీధుల్లో నీటి సరఫరా అసమానంగా జరుగుతోందని ఆరోపించారు. కొన్ని వీధులకు మాత్రమే అధికసేపు నీరు విడుదల చేస్తుండగా, తమ ప్రాంతానికి మాత్రం సరిపడా నీరు



అందడం లేదని వాపోయారు. దీని వల్ల దినచర్యలు నిర్వహించడం కష్టమైందని, ముఖ్యంగా రంజాన్ నెలలో పండుగ రోజుల్లో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు.
ఇప్పటికే వేసవికాలం ప్రారంభమైన నేపథ్యంలో నీటి అవసరం పెరిగిందని, ఇలాంటి సమయంలో సమానంగా నీటి పంపిణీ చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని వారు పేర్కొన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించి, అన్ని వీధులకు సమానంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను కోరారు.
అలాగే, తమ వినతిపై అధికారులు స్పందించకపోతే జిల్లా స్థాయి అధికారులైన డీఎల్పిఓను సంప్రదించి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్, పటాన్ కరిముల్లా, కోగటం, ఖాదర్ బాషా తదితరులు పాల్గొని వినతిపత్రం అందజేశారు.

## ఆర్యవైశ్యుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం..!

**- వెండి కిరిటాలు, బంగారపు ఉంగరాలు నాకొద్దు..!**
**- నా జీవితంలో 'జే' టాక్స్ వసూళ్లు ఉండవు..!**
**- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి**

**జనసముద్రంన్యూస్,మాచర్ల, మార్చి 22 ;**
ఆర్యవైశ్యుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ఆదివారం పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో ఆర్యవైశ్యుల పట్టణ, యువజన, మహిళా సంఘాల నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే జూలకంటిని వేద పండితులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కళ్యాణ మండపంలో జాతిపిత గాంధీజీ, అమరజీవి పొట్టి శ్రీరాముల చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనతరం ఆర్యవైశ్య పట్టణాధ్యక్షులుగా గరిణే శ్రీనివాసరావు, యువజన సంఘం అధ్యక్షులుగా కొత్తూరి చందు, మహిళా సంఘం అధ్యక్షురాలిగా సొలస కళ్యాణి లతో పాటు కార్యవర్గసభ్యులతోపదవీ బాధ్యతల ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనేక విధాలుగా అండగా నిలుస్తోందన్నారు. రాజధాని అమరావతిలో 58 అడుగుల ఎత్తు పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహం ఏర్పాటు చేసి, ప్రారంభించే సమయంలో ఆత్మ బలిదానానికి గుర్తు విగ్రహాన్ని నిర్మించామని మంత్రి





లోకేష్ ప్రసంగించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ రోజును ప్రభుత్వ అధికార దినోత్సవంగా ప్రకటించి, వైశ్యుల పట్ల చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధిని నిరూపించారని వివరించారు.

**వెండి కిరిటాలు, బంగారపు ఉంగరాలు నాకొద్దు..!**
రియల్ ఎస్టేట్ వెంచర్లు, నూతన అపార్ట్మెంట్ ప్రారంభోత్సవాలు, షాపింగ్ కాంపెక్స్ లు, నూతన వ్యాపారాల ప్రారంభోత్సవాల సమయంలో యాజమాన్యం అందించే వెండి కిరిటాలు, బంగారపు ఉంగరాలు తనకొద్దు అని, అటువంటి వాటికి నేను వ్యతిరేకమని ఎమ్మెల్యే జూలకంటి తేల్చి చెప్పారు. పిన్నెల్లి సోదర్లు వలె టాక్స్ లు, పీడించి మరి బహుమతులను తాను డిమాండ్ చేయనని,



అటువంటి సాంప్రదాయానికి తాను విరుద్ధమన్నారు. బానిస సంకేళ్లు తెంపి, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజాజీవనం, వ్యాపారాలు సాగేలా పాలన సాగిస్తానని ఆనాడు ఇచ్చిన హామీకి ఎప్పుడూ కట్టుబడే ఉన్నానని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నంత కాలం జే టాక్స్ వంటి వసూళ్ల ఉండబోవని, అటువంటి ఎట్టిపరిస్థితిలో ఒప్పుకొనని కుండబద్దలు కొట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు మేరకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందిచడమే లక్ష్యంగా పనిచేస్తానని వెల్లడించారు. రూ. 1200 కోట్లతో జల్ జీవన్ మిషన్, రూ. 130 కోట్లతో అమృత్ స్కీం, రూ. 3 వేల 240 కోట్లతో వరికపూడిశెల నిర్మాణాలు జరుగుతాయని, అవి పూర్తి అయిన నాడు నియోజకవర్గ రూపురేఖల్లో మార్పులు స్పష్టంగా కనిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ,సాయి ప్రణతికి కళాశాల ఉత్తమ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ అవార్డు

**జనసముద్రం న్యూస్, జ్ఞానపురం, విశాఖపట్నం,మార్చి24,**
సెయింట్ జోసెఫ్స్ మహిళా కళాశాలకి చెందిన రెండవ సంవత్సరం బిబిఎ విద్యార్థిని యెల్లె సాయి ప్రణతి, ఇటీవల జరిగిన కళాశాల వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్య అతిథి శ్రీమతి పి. లక్ష్మీ సుధ మరియు కళాశాల ప్రిన్సిపాల్ డా. సిస్టర్ షైజీ చేతుల మీదుగా కళాశాల ఉత్తమ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ అవార్డును అందుకున్నారు. సాయి ప్రణతి ప్రతిభావంతురాలైన విద్యార్థిని మరియు కళాశాల విద్యార్థి మండలి ఉపాధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్నారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. కె. మాణిక్య కుమారి మార్గదర్శకత్వంలో, ఆమె ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యతా శిబిరం-2025లో పాల్గొని, చర్చా పోటీలో 1వ బహుమతి మరియు సమూహ నృత్య పోటీలో 1వ బహుమతి గెలుచుకున్నారు. ఆమె జిల్లా స్థాయి యువజనోత్సవం 2024లో పాల్గొని, ఉపన్యాస పోటీలో 2వ బహుమతి మరియు సాంస్కృతిక నృత్యంలో 3వ బహుమతి గెలుచుకున్నారు. జిల్లా యువజనోత్సవం 2025లో ఉపన్యాసంలో 2వ బహుమతి గెలుచుకున్నారు.




ఐఐపిఇ లో జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2025లో భాగంగా నిర్వహించిన క్విజ్ పోటీలో 1వ బహుమతి గెలుచుకున్నారు. ఇటీవల విజయవాడలోని ఆంధ్ర లయోలా కళాశాలలో జరిగిన జాతీయ వాణిజ్య ఉత్సవం, బిఇఎంయుఎస్ లో పాల్గొని- పర్సనాలిటీ కాంటెస్ట్‌లో మొదటి బహుమతి, గ్రూప్ డిస్కషన్‌లో మొదటి బహుమతి, బిఇఎంయుఎస్ 2026కు ఉత్తమ పార్టిసిపెంట్ ట్రోఫీని గెలుచుకున్నారు. ఆమె 2024-2025 సంవత్సరానికి సృష్టి క్లబ్ అధ్యక్షురాలిగా పనిచేశారు మరియు మిస్ దేవనాగరి టైటిల్‌ను అందుకున్నారు. యోగాఆంధ్ర 2025, వైజాగ్ వాలంటీర్స్ ద్వారా గిరిప్రదక్షిణ,తీరప్రాంతపరిశుభ్రతాకార్యక్రమం,జనజాతీయ గౌరవ్ దివస్, సంధ్యా మెరైన్స్ వైజాగ్ మారథాన్‌లో పాల్గొన్నారు. మై భారత్ యూనిటీ మార్చ్ కోసం ప్రశంసా చిహ్నాన్ని అందుకున్నారు. వైజాగ్ నేవీ మారథాన్, మై భారత్ రోడ్ సేఫ్టీలో పాల్గొన్నారు. వైజాగ్ వాలంటీర్స్ ద్వారా ఎస్.కె.ఎం.ఎల్. సేవ కోసం స్వచ్ఛందంగా సేవలందించారు. ఈ పురస్కారం అందుకున్న సాయి ప్రణతికి అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందనలు తెలిపారు.
చదువులో ప్రతిభవంతులైన విద్యార్థులకు మెరిట్ అవార్డులు,కళాశాల చదువులలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేసింది. దీనిలో భాగంగా, మూడవ సంవత్సరం బోటనీ మేజర్ విద్యార్థిని అయిన అన్విక ఉపాధ్యాయకు, బోటనీ విభాగం మరియు డాక్టర్ మాణిక్య కుమారి ఏర్పాటు చేసిన మూడు ప్రతిభా పురస్కారాలను అందుకున్నారు.

## మథర్ థెరిస్సా అవార్డు గ్రహీత డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ కు ఘనసత్కారం

జనసముద్రంన్యూస్, దుర్గి, మార్చి23:

దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్,మదర్ థెరీసా జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ ను ముటుకూరు గ్రామంలోని ఆంధ్ర ఇవాంజిలికల్ క్రీస్తు లూథరన్ దేవాలయం నందు ముటుకూరు ఏ ఈ ఎల్ సి సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు శాలవాలతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా వెస్ట్ గుంటూరు సినడ్ ఎక్స్ యాక్టింగ్ బిషప్, ముటుకూరు సంఘ కాపరి పాస్టర్ రెవరెండ్ కటికల యేసుదానం, మరియమ్మలు మాట్లాడుతూ

2026 మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మార్కాపురం జిల్లా కేంద్రంలోని గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ వారు సామాజిక కార్యకర్తగా ప్రసాద్ అందించిన సేవలకు గాను ఆయన సేవలను గుర్తించి మదర్ థెరిసా జాతీయ సర్విస్ అవార్డు అందుకోవటం జరిగిందని ఇది మన గ్రామానికి సంఘానికి గర్వకారణం అని గతంలో కూడా అనేకమైన అవార్డులు ఆయన తీసుకోవడం జరిగిందని ప్రసాద్ కు అవార్డు రావడం సంతోషంగా గర్వంగా ఉందని మరింత మెరుగైన సేవలను అందించి భవిష్యత్తులో మరెన్నో అవార్డులు తీసుకోవాలని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుతూ ఆయనను అభినందించారు.

ఈ సందర్భంగా ఎక్స్ సీనియర్ డెలికేట్ మాచర్ల సామేలు మాట్లాడుతూ.. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే నినాదంతో మదర్ థెరిసా సమాజంలో సేవలు అందించిందని ఆక్రమంలోనే ప్రసాద్ ఆయన అందించిన సేవలకు మదర్ తెరిసా జాతీయ అవార్డు రావడం అభినందనీయం అన్నారు.





పాస్టర్ కుక్కమూడి ప్రదీప్ కుమార్, ముటుకూరు జడ్పీ హైస్కూల్ చైర్మన్ కుక్కమూడి మరియదాసు, ఏ ఈ ఎల్ సి చర్చి డెలిగేట్ మాచర్ల యేసయ్య, ఆల్టర్నేట్ డెలిగేట్ మాచర్ల జార్జి,పిసిసి మెంబర్స్,పులిమెల అచ్చయ్య (సిద్ధూ), మాచర్ల ఆనందరావు (నందు), మాచర్ల లూకయ్య, కుక్కమూడి యల్లమంద,ఏపీ మోడల్ స్కూల్ దుర్గి అటెండర్ కుక్కమూడి రత్నం,ఆదిరాల దానయ్య, గుత్తి వందనం మాట్లాడారు.

వారు ఆయనకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయనను శాలవాలతో ఘనంగా సత్కరించారు.

**ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ..**

నన్ను ఘనంగా సన్మానించడం సంతోషంగా ఉందని సన్మానం మరింత బాధ్యతను పెంచిందని, సమాజంలో మరి ఎక్కువగా సేవలందించడానికి నాలో ఉత్సాహాన్ని నింపిందని,

నాకు ఈ అవార్డు రావడం పట్ల నన్ను ప్రేమించి అభిమానంతో శాలవాలు పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేసిన ముటుకూరు ఏ ఈ ఎల్ సి పాస్టర్ కటికల యేసుదానం మరియమ్మలకు, సంఘస్తులందరికీ, పురుషులకు స్త్రీలకు బంధువులకు రక్తసంబంధీకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈకార్యక్రమంలో సంఘ పెద్దలు కుల పెద్దలు స్త్రీల సమాజం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణానికి మార్చి 30 నాటికి ఏర్పాట్లు పూర్తి చేయాలి

## - ఏర్పాట్లపై సమగ్ర తనిఖీలు నిర్వహించిన జేఈఓ వి. వీరబ్రహ్మం





ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 23:

రెండో అయోధ్యగా విరాజిల్లుతున్నఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏప్రిల్ 1న నిర్వహించనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను మార్చి 30 నాటికి పూర్తి చేయాలని టీటీడీ జేఈఓ వి. వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు.

సోమవారం జేఈఓ అధికారులతో కలిసి ఆలయ పరిసర ప్రాంతాలు, కళ్యాణ వేదిక వద్ద విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ నాలుగు మాడ వీధులు, క్యూలైన్లు, యాగశాల, పోటు, సాంస్కృతిక వేదికలను పరిశీలించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రాంగణంలో జర్మన్ షెడ్లు ఏర్పాటు చేయడం, తాగునీటి సదుపాయాలను విస్తరించడం, భక్తులకు చల్లని వాతావరణం కల్పించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

భక్తులను ఆకట్టుకునేలా లేజర్ లైటింగ్, ఎల్ఈడి తోరణాలు ఏర్పాటు చేసి ఉత్సవాలకు ఆధ్యాత్మిక శోభను పెంచాలని, ఆలయంలో ప్రత్యేక పుష్పాలంకరణలు చేపట్టి దర్శనానికి వచ్చే భక్తులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని సూచించారు.

అనంతరం అన్నప్రసాద భవనాన్ని పరిశీలించిన జేఈఓ, భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదాల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. భక్తులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

కళ్యాణ వేదిక వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రసాద పంపిణీ కేంద్రాలు, క్యూలైన్లు, గ్యాలరీలు, ప్రవేశనిష్క్రమణ మార్గాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం ఇస్తూ అవసరమైనన్ని మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం, అదనపు సిబ్బందిని నియమించాలని ఆదేశించారు.

శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ప్రతిబింబించేలా భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. కళ్యాణ వేదికపై తెలుగుదనం ఉట్టిపడేలా పుష్పాలంకరణలు చేయాలన్నారు.

ఆలయం, క్యూలైన్లు, అన్నప్రసాద వితరణ కేంద్రాలు, గ్యాలరీలలో భక్తులకు సేవలు అందించేందుకు తగినంత మంది శ్రీవారి సేవకులను ఏర్పాటు చేయాలని సిపిఆర్ఓ డా. టి. రవికి సూచించారు.

శ్రీరామనవమి పర్వదినాన ప్రతి భక్తునికి వడపప్పు, పానకం పంపిణీ చేయాలని అన్నప్రసాదం ప్రత్యేక అధికారి శ్రీ శాస్త్రిని ఆదేశించారు.

తరువాత ఒంటిమిట్టలోని టీటీడీ విశ్రాంతి భవనంలో అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించి తగిన సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్.ఇ మనోహరం, ఎస్.ఇ (ఎలక్ట్రికల్) వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఈవో ప్రశాంతి, సీఎంవో డా. కుసుమకుమారి, వీజీఓ గిరిధర్, అదనపు ఆరోగ్యశాఖ అధికారి డా. సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## సిల్వర్ బెల్స్ హై స్కూల్ అధినేత నాగరాజ వారు అన్నదానం

## తిరుపతి జిల్లా కేంద్రం కరకంపాడు సిల్వర్ బెల్స్ హై స్కూల్ అధినేత నాగరాజ వారు

ముక్కా వారి పల్లి జనసముద్రం న్యూస్ మార్చి ,23

(ప్రతినిధి :పాణ్యం లోకేష్ బాబు)

ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో తిరుపతి జిల్లా కేంద్రం రేణిగుంట మండలం కరకంపాడు హైవే రోడ్డు ప్రక్కన వెలసియున్న సిల్వర్ బెల్స్ హై స్కూల్ ఈ పాఠశాల నుండి ఎంతోమంది ఉన్నత స్థాయి ఉద్యోగులుగా ఉన్నత స్థాయి పారిశ్రామిక వ్యాపార వేత్తలు గా దేశ వి దేశాలలో స్థిరపడినవారు ప్రపంచ దేశాలలోని ప్రతి దేశంలో ఈ పాఠశాల విద్యార్థి ఉన్నారు అన్న ఆశ్చర్యపడనవసరం లేదు ఎంతోమంది ఉన్నత స్థాయి ప్రభుత్వ అధికారుల నుండి ఈ పాఠశాల విద్యార్థులు మనదేశంలోని కో కొల్లలుగా ఉన్నారు ప్రధాన నగరాలలో విశాఖపట్నం చెన్నై, హైదరాబాద్ , బెంగళూరు, విజయనగరం, విజయవాడ తిరుపతి, చిత్తూర్ కలకత్తా లాంటి ప్రధాన నగరాలలో కోకొల్లలుగా ఈ పాఠశాల విద్యార్థులు ఉన్నత స్థాయి ఉద్యోగులుగా స్థిరపడి ఉన్నారు విరేకాక దేశ విదేశాలలో స్థిరపడి ఉన్నారు ఈ పాఠశాల అధినేత సౌమ్యుడు నిరాడంబురుడు గొప్ప మేధావి వారే నాగరాజు వారు రైల్వే కోడూరు తాలూకా ఓబులవారిపల్లి మండలం పెద్ద ఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని రాళ్లచెరువు పల్లె రోడ్డు అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం సిల్వర్ బెల్స్ హై స్కూల్ అధినేత నాగరాజ వారి శిష్యుడు శ్రీ వెంకటేశ్వర స్వామి గోవిందరాజ ఆర్ట్స్ కళాశాల, (ఎస్ జి ఎస్ ఆర్ట్స్ కళాశాల తిరుపతి )వైస్ ఛాన్సర్ హెచ్ ఓ డి



ప్రొఫెసర్ పి చంద్రయ్య కుటుంబం తో కలిసి సందర్శించి ఆదివారం స్పెషల్ ప్రత్యేక గొప్ప అద్భుత అన్నదానం జరిపించి ఎంతోమంది ఆకలి తీర్చి గొప్ప మానవత్వం చాటుకున్నారు సిల్వర్ బెల్స్ హై స్కూల్ అధినేత ఎంతోమంది పేద విద్యార్థులకు వారి పాఠశాలలో ఉచితంగా విద్యను అభ్యసించే అవకాశం కల్పించి ఎంతోమంది పేద విద్యార్థులకు సాక్షాత్తు దైవ స్వరూపముగా నిలిచారు వారు యూట్యూబ్ లో జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం యూట్యూబ్ ద్వారా ఎన్నో కార్యక్రమాలను చూసినవారు స్వయంగా వారి శిష్యుడు అయిన శ్రీ వెంకటేశ్వర స్వామి గోవిందరాజ ఆర్ట్స్ కాలేజ్ తిరుపతి వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ హెచ్ ఓ డి ఇంచార్జ పి చంద్రయ్య కుటుంబం తో కలిసి సందర్శించి జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి వారిని ప్రత్యేకంగా అభినందించి వారి సేవలు మరిచిపోలేని ఓ చరిత్ర కథనం లాగా ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు శాశ్వత నిత్య అన్నదాన కార్యక్రమం వయోవృద్ధుల ఆరోగ్య పరిరక్షణ సేవా కార్యక్రమాలు చిన్నారుల విద్య కార్యక్రమాలు ఆరోగ్యం శుభ్రత పౌష్టికరమైన ఆహారం అందించడం వారి బాధ్యత అంటూ తెలపడం వారి సేవలో మాకు సంవత్సరమునకు ఒకసారి అవకాశం కల్పించాలని ప్రతి సంవత్సరం ఇలా అన్నదాన కార్యక్రమం ద్వారా ఆశ్రమం సందర్శించే అవకాశం కల్పించాలని ఆశ్రమం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామిని ప్రత్యేకంగా కోరిన సిల్వర్ బెల్స్ హై స్కూల్ అధినేత నాగరాజా వారు మరియు తిరుపతి పట్టణం శ్రీ వెంకటేశ్వర స్వామి గోవిందరాజ ఆర్ట్స్ కళాశాల వైస్ ఛాన్సర్ మరియు హెచ్ ఓ డి ప్రొఫెసర్ పి .చంద్రయ్య కుటుంబం

మానవసేవే మాధవసేవ మానవత్వం మన అందరిదీ సూర్య చంద్రులు ఉన్నంతవరకు కొనసాగాలి అని స్థాపించిన జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ఇలాగే సమాజంలో రాజకీయాలకు అతీతంగా కుల మతాలకు అతీతంగా రాజకీయ వర్గాలకు అతీతంగా ప్రాంతాలకు అతీతంగా పెళ్లిరోజులకు పుట్టినరోజులకు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించవలసిన వారు ఒక వారం రోజులు ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు

9703105755,9030068619,7382868619,
9440883354,8919311024,8501005384,

## ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం..





ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 23:

రాజంపేట ఏ ఎస్ పి మనోజ్ హెగ్డే ను శ్రీరామనవమి ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలకు తప్పక రావాలని సోమవారంఆలయప్రధాన అర్చకులు వీణా రాఘవాచారి ఒంటిమిట్ట సీఐ నరసింహరాజు ఎస్ఐ శ్రీనివాసులు పోలీస్ సిబ్బంది ఆహ్వానించారు..

ఈనెల 27 నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు జరగనున్న ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలు..

ఏప్రిల్ 1వ తేదీన జరగబోయే సీతారాముల కల్యాణానికి రాష్ట్రముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు హాజరుకానున్నారు

## శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 23 ద్వారకాతిరుమల.



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి సోమవారం పాలకోడేరు వాస్తవ్యులు నందమూరి వెంకటేశ్వరరావు దంపతులు రూ. 1,00,116/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు.

దేవస్థానం ఈవో వై. భద్రాద్రి, ఏ ఈవో మెట్టపల్లి దుర్గారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

## సకాలంలో పన్నులు చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించండి - పంచాయతీ కార్యదర్శి విజ్ఞప్తి



గన్నవరం, జనసముద్రం ప్రతినిధి సురేష్ , మార్చి 23:

గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలందరూ తమ ఇంటి పన్నులు , కుళాయి పన్నులను మార్చి నెలాఖరులోపు తప్పనిసరిగా చెల్లించాలని కేసరపల్లి పంచాయతీ కార్యదర్శి , సిబ్బంది ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. బకాయి ఉన్న వారు వెంటనే స్పందించి పన్నులు జమ చేసి అధికారులకు సహకరించాలని సూచించారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్నులు చెల్లించడానికి మార్చి నెల ఆఖరే చివరి గడువు అని తెలిపారు .

జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి , సిబ్బంది గత ఐదు నెలలుగా రాత్రి పగలు తేడా లేకుండా ఇంటింటికీ తిరుగుతూ పన్నుల వసూలు చేస్తున్నారు.సిబ్బంది పదే పదే కోరుతున్నా, ఇంకా కొంతమంది పన్నుల చెల్లింపులో నిర్లక్ష్యం వహించడం గ్రామ అభివృద్ధికి ఆటంకమని అధికారులు పేర్కొన్నారు.

మార్చి నెలాఖరులోగా పన్నులు చెల్లించని పక్షంలో, నిబంధనల ప్రకారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులను సకాలంలో చెల్లించడం ప్రతి పౌరుడి బాధ్యత. పన్నుల ద్వారా వచ్చే ఆదాయంతోనే గ్రామంలో పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు వంటి కనీస సౌకర్యాలు కల్పించడం సాధ్యమవుతుంది. కాబట్టి, బాధ్యతను విస్మరించకుండా వెంటనే పన్నులు చెల్లించి సహకరించాలి కేసరపల్లి పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ తెలిపారు.

## చిత్తూరు రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు జరుగుతున్నట్లు సమాచారం

జనసముద్రం న్యూస్, చిత్తూరు, మదనపల్లి, 23 మార్చి :-

చిత్తూరు రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు జరుగుతున్నట్లు సమాచారం.

ఈ దాడుల్లో ప్రభుత్వ ఉద్యోగులతో పాటు డాక్యుమెంట్ రైటర్లను కూడా ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం అందుతోంది.

అవినీతి అధికారులను పట్టుకోవడం సంతోషకరమైన విషయం అయినప్పటికీ, ఎటువంటి సంబంధం లేని సామాన్య డాక్యుమెంట్ రైటర్లను కూడా దోషులుగా చూపిస్తూ అదుపులోకి తీసుకోవడం అధికారుల అతి ఉత్సాహానికి నాంది పలుకుతున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డాక్యుమెంట్ రైటర్లకు సంబంధం లేకపోయినా వారిని అదుపులోకి తీసుకోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.




## కారుపై పడ్డ విద్యుత్ స్తంభం తప్పిన ప్రమాదం




జనసముద్రం న్యూస్, మదనపల్లి, 23 మార్చి :-

బి. కొత్తకోట లోని కాళికమ్మ గుడి వీధిలో ఖాజా ఖాన్ అనే వ్యక్తి తన ఇంటి ముందు పార్క్ చేసిన కారుపై విద్యుత్ స్తంభం పడటంతో ధ్వంసమైనది. ప్రమాద సమయంలో కారులో ఎవరూ లేకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నరు .

వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు స్థానికులు సమాచారం ఇచ్చి విద్యుత్ సరఫరాను నిలిపివేయించారు.

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఆచంట రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న... శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ నాయక్ దంపతులు

జనసముద్రం న్యూస్ ,మార్చి 23,

కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్,

ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ నాయక్ దంపతులు సోమవారం ఆచంట రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా ఆలయ అధికారులు శాప్ డైరెక్టర్ జగదీశ్వరి దంపతులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ నాయక్ దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ క్రమంలో ఆలయ వేద పండితులు శాప్ డైరెక్టర్ జగదీశ్వరి, విజయ నాయక్ దంపతులకు ఘనంగా సత్కరించారు. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని దంపతులకు ఆలయ ఈవో అందజేశారు. ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జేష్ట. రామకృష్ణ, పడమటి. రవి,రాజు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# గుడివాడ రైతు బజార్లో జేపీటీ హావ తగ్గిన ప్రతాపుడి హావ కోనసాగుతుంది..



జనసముద్రం న్యూస్ ,మార్చ్.23.
గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం.

నిన్న మొన్నటి వరకు జేపీటీ అంటూ గుడివాడ రైతుబజార్ వార్తలలో నిలిచింది.
M.L.A దృష్టికి చేరడంతో సమస్యకు పరిష్కార దిశగా లాటరీ పద్ధతి ద్వారా దుకాణాలను కేటాయించారు.
అర్థబలం అంగబలం ఉన్నవారు పలుకుబడి ఉన్న రాజకీయ నాయకులతో నచ్చిన దుకాణం కోసం అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి మరి సాదిస్తున్నారు.
అయితే గత 15 సంవత్సరాలుగా రైతు బజార్లో ఎన్నిసార్లు లాటరీ విధానం అమలు చేసిన ఈ ప్రతాపుడికి మాత్రం ఆఫీస్ వద్దనే దుకాణాన్ని కేటాయిస్తారు.
బంతిలో ఎక్కడ కూర్చున్నా వడ్డించేవాడు మనవాడైతే ఎక్కడ కూర్చున్న భోజనం పుష్కలంగా తినొచ్చు అన్నట్లు ఉంది.
రైతుబజార్లో ఒక స్టాల్ మాత్రమే అనుమతిస్తే దాదాపు అక్కడ మూడు నుంచి నాలుగు రకాల కూరగాయలు అమ్మిస్తాడు అసలు రైతు బజార్ నిర్దేశించిన ధరలు పట్టికను పొరపాటున వినియోగదారులకు కంటికి కానరానివ్వడు ఈ ప్రతాపుడు.
ఇప్పటికీ గుడివాడ రైతు బజార్లో సబ్సిడీపై ప్రభుత్వ అందించే కొన్ని నిత్యవసర వస్తువులు గురించి వినియోగదారులకు కనీస సమాచారం గానీ అవగాహన గాని కల్పించరు.
రైతుబజ్జార్ నిత్యం రద్దిగా ఉండడంతో వినియోగదారులు బోర్డు రేటుకు ఐదు రూపాయల నుంచి పది రూపాయల వరకు వ్యత్యాసం ఉన్న కూడా ఊరుకుల పరుగులు జీవితాలు అడగడానికి కూడా ఆస్కారం లేకుండా వినియోగదారులను తెలివిగా పంపించే ప్రయత్నం చేస్తుంటాడు ఈ ప్రతాపుడు.
రైతు బజార్లో ఏం కేటాయించాలన్న సంబంధిత ఈవో. అంఘికారం లేకుండా చీమకుడా కదలదు అటువంటి ఈవో ముందు కాళ్లకు బంధం ఎలా వేస్తున్నారో అనేది ఇక్కడ చర్చాంశమైంది.
ప్రస్తుతం గుడివాడ రైతుబజార్లో ఈ ప్రతాపుడి హవ ఇంకాఎంతకాలంహవ కోనగిస్తాడనేది చూడాలిసిందే

# గన్నవరం విమానాశ్రయ విస్తరణకు భూములు ఇచ్చిన వారికి అమరావతిలో ప్లాట్ల కేటాయింపు.. 75 మంది రైతులకు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు.







గన్నవరం,జనసముద్రం ప్రతినిధి సురేష్

గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణ కోసం ల్యాండ్ పూలింగ్ పథకం కింద భూములు సమర్పించిన రైతులకు సంబంధించి, పెండింగ్‌లో ఉన్న ప్లాట్ల కేటాయింపు ప్రక్రియ ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ చొరవతో కొలిక్కి వచ్చింది. గన్నవరం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఆరవ విడత కార్యక్రమంలో భాగంగా, 75 మంది రైతులకు అమరావతి రాజధాని ప్రాంతంలో కేటాయించిన రూ.79 కోట్ల 87 లక్షల విలువ చేసే 85 ప్లాట్లకు సంబంధించిన అలాట్మెంట్ ప్రొసీడింగ్స్‌ను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ దావాజీగూడెం గ్రామానికి చెందిన రైతులు పదేళ్లుగా ఎదురుచూస్తున్నారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి, అసెంబ్లీలో మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించామని ఆయన తెలిపారు. ఇంత ఆలస్యమైనందుకు రైతులను క్షమాపణ కోరుతూనే, వారి హక్కులను కాపాడగలిగామని సంతృప్తి వ్యక్తం చేశారు. కేవలం 9 ఎకరాలకు సంబంధించి కొన్ని కోర్టు కేసులు, మరికొన్ని సాంకేతిక కారణాల వల్ల పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా త్వరలోనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దావాజీగూడెంలోని సీతారామస్వామి దేవాలయానికి చెందిన భూముల విషయంలో జరిగిన అక్రమాలపై ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. 1895లో గొంది బాపయ్య అనే మహానుభావుడు ఆలయ ధూపదీప నైవేద్యాల కోసం ఇచ్చిన 4 ఎకరాల 34 సెంట్ల భూమిని గత పదేళ్లలో కొందరు రెవెన్యూ అధికారులు, వ్యక్తులు కలిసి రికార్డులు టాంపర్ చేశారని ఆయన మండిపడ్డారు. ఈ దేవుడి ఆస్తికి సంబంధించిన రికార్డులు సరిచేయించి, దానికి బదులుగా వెలగపూడిలో 4340 గజాల రెసిడెన్షియల్, 1850 గజాల కమర్షియల్ ప్లాట్లను కేటాయించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎంఆర్ఓలపై విజిలెన్స్ విచారణ జరపాలని అసెంబ్లీలో కోరానని, రికార్డుల టాంపరింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.
ఈ విషయంలో సహకరించిన కలెక్టర్ బాలాజీ, ఆర్డీఓ బాలసుబ్రహ్మణ్యం, ఎంఆర్ఓ శివయ్యలను ఆయన అభినందించారు. చిక్కవరం, సావరగూడెం వంటి గ్రామాల్లో చెరువుల్లో పడి ముగ్గురు పిల్లలు చనిపోయిన ఘటనపై కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని తాడిచెట్ల లోతు వరకు అక్రమంగా తవ్విన చెరువుల వల్ల ప్రాణాపాయం పొంచి ఉందని, తక్షణమే అటువంటి చెరువుల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అక్రమ తవ్వకాలకు అనుమతులు ఇచ్చిన పాత అధికారుల వల్లే ఈ అనర్థాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గన్నవరం పర్యటనలో కోరిన పలు సమస్యలకు సానుకూల స్పందన వచ్చిందని ఎమ్మెల్యే వివరించారు. రామవరప్పాడులో రూరల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి 9 గ్రామాలను దాని పరిధిలోకి తీసుకొస్తామన్నారు. రామవరప్పాడు వద్ద వంతెన నిర్మాణాన్ని జూన్ లోపు ప్రారంభిస్తామని, ఎనికేపాడు వద్ద వంతెనను భవిష్యత్తులో చేపడతామని తెలిపారు.ఏలూరు కాల్వ – పోలవరం లింక్ కెనాల్ పనులకు ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేయడానికి అంగీకరించారని చెప్పారు. గన్నవరం విమానాశ్రయ కొత్త టెర్మినల్ బిల్డింగ్‌ను త్వరలోనే ప్రారంభిస్తామని, అంతర్జాతీయ సర్వీసులు త్వరలో అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ బాలసుబ్రమణ్యం, గన్నవరం తహశీల్దార్ కెవి శివయ్య, గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గూడపాటి తులసిమోహన్, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, ఉంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు కొలుసు రవీంద్ర, రాష్ట్ర టిడిపి కార్యదర్శి దొంతు చిన్నా, ఎన్.ఎస్.పి వైస్ చైర్మన్ ఆళ్ల వెంకట గోపాల కృష్ణ, వైస్ ఎంపీపీ కొమ్మురాజు సుధీర్, గన్నవరం గ్రామ టిడిపి అధ్యక్షులు జాస్తి శ్రీధర్, అరుమళ్ళ కృష్ణారెడ్డి, మేడేపల్లి రమ, మల్లారెడ్డి కిషోర్, బోయపాటి మురళీకృష్ణ, గొంది నరేంద్ర, బోడపాటి రవి, బుస్సే నాగప్రసాద్, గుజ్జర్లపూడి బాబూరావు, నెక్కంటి శ్రీదేవి, మద్దుకూరి విజయకుమార్, ఆళ్ల దమయంతి, దేవినేని సులోచన, తంగిరాల శ్రీనివాసరావు, బత్తిన అమలదాసు, బండి భాస్కర్, జాస్తి మురళి, ఈసారి రవి, చల్లగుల్ల సందీప్, చల్లగాలి సునీల్, నందిపాముల పృథ్వీ, కొమ్మారెడ్డి రాజేష్, సూరిబోయిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूज Janasamudram News ಜನ ಸಮುದ್ರಂ ನ್ಯೂಸ್
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# మహిళలపై అనుచిత వ్యాఖ్యలు తగవు -సుభాషిణి వ్యాఖ్యలపై వైఎస్ఆర్‌సీపీ మహిళా నేతలు ఆగ్రహం



జనసముద్రం న్యూస్, మదనపల్లె, మార్చి 23:
మహిళలపైఅసభ్యకర వ్యాఖ్యలు చేయడం అనవసరమని, రాజకీయాల్లో సంస్కారం పాటించాలని వైఎస్ఆర్‌సీపీ మహిళా నాయకులు హెచ్చరించారు.
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సతీమణి వైఎస్ భారతి రెడ్డి గురించి జనసేనకు చెందిన సుభాషిణి చేసిన వ్యాఖ్యలను వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి బీరంగి రేవతి తీవ్రంగా ఖండించారు.
సోమవారం మదనపల్లెలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. జనసేన పార్టీ మహిళా నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని, వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.
వైఎస్ఆర్‌సీపీలో మహిళలను కించపరిచే విధంగా మాట్లాడే సంస్కృతి ఎప్పుడూ లేదని ఆమె స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా విమర్శలు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని,ఎవరినైనాఉద్దేశపూర్వకంగా అవమానించడం సరికాదని హితవు పలికారు.
భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం అయితే సహించబోమని హెచ్చరించారు.
మున్సిపల్ ఏరియా కార్యదర్శి నాగమణి మాట్లాడుతూ, మహిళల గౌరవాన్ని కాపాడే బాధ్యత అందరిదని తెలిపారు. మహిళలపై అవమానకర వ్యాఖ్యలు చేసే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.
ఈ సమావేశంలో పార్టీ నాయకులు, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాడి రైతులు పశువులకు తప్పనిసరిగా టీకా వేయించాలి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,






జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి
సిరిపురం మధుకర్ మార్చి 23, 2026:
పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేయించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో జిల్లా పశుసంవర్ధక, పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల సంచార వాహనాన్ని జిల్లా పశువైద్య శాఖ అధికారి యాకుబ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ పాడి రైతుల ఆర్థిక అభివృద్ధి, పశువుల సంక్షేమం దిశగా ప్రభుత్వం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, మార్చి 10వ తేదీ నుండి ఏప్రిల్ 9వ తేదీ వరకు 8వ విడత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాడి పశువులు, మేకలు, గొర్రెలు, పౌల్ట్రీ ఫారాలలో గాలికుంటు వ్యాధి నివారణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పశు వైద్యాధికారులు అందుబాటులో ఉన్నారని, పాడి రైతులు తమ పశువులకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిఐజి కడప ఎస్పీలకు బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం





ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 23:
ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలకు కర్నూలు రేంజ్ డి.ఐ.జి డా. కోయ ప్రవీణ్ ఐ.పి.ఎస్ ని, వై ఎస్ ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ను సోమవారం ఆహ్వానించిన ఒంటిమిట్ట ఆలయ ప్రధాన అర్చకులు, ఒంటిమిట్ట పోలీస్ సిబ్బంది.
ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలకు కర్నూలు రేంజ్ డి.ఐ.జి డా. కోయ ప్రవీణ్ ఐ.పి.ఎస్ గారిని సోమవారం కర్నూలు లోని క్యాంపు కార్యాలయం లో, , కడప జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ను కడప నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయం లో శ్రీరామనవమి ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలకు తప్పక రావాలని ఆలయ ప్రధాన అర్చకులు, ఒంటిమిట్ట పోలీస్ సిబ్బంది కలిసి ఆహ్వానించారు.
ఈనెల 27 నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు జరగనున్న ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలు..
ఒంటిమిట్ట సి.ఐ నరసింహ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు నిర్వహించే వైద్య శిబిరాన్ని సద్వినియోగపరుచుకోవాలి:- డిండి సర్పంచ్ రవి



జనసముద్రం న్యూస్ మార్చి 23: డిండి :-
నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రములోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో నేడు అనగా 24-03-2026 మంగళవారం
ప్రత్యేక వైద్య నిపుణులచే నిర్వహించే వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగపరుచుకోవాలని స్థానిక సర్పంచ్ నల్లగంతుల రవి విజ్ఞప్తి చేశారు.స్త్రీల వ్యాధులకు,
చిన్న పిల్లల వ్యాధులకు,
సాధారణ వ్యాధులకు,ఎముకల వ్యాధులకు,కంటి వ్యాధులకు,
దంత వ్యాధులకు సంబంధించిన వైద్య నిపుణులు శిబిరంలో అందుబాటులో ఉంటున్నట్లు తెలిపారు.కావున ప్రత్యేక వైద్య శిబిరాన్ని గ్రామ,పరిసర గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రవి కోరారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram